

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

పేద, మధ్యతరగతి జీవన ప్రమాణాలు పెరగాలి. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలి. అందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. - చంద్రబాబు నాయుడు

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## పిచ్చోడి చేతిలో రాయి

- జగన్‌కు అధికారంపై చంద్రబాబు వ్యాఖ్యలు
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీఎం సమాధానం చెప్పాల్సిందే



జగన్‌కు అధికారం పిచ్చోడి చేతిలో రాయి అన్నట్లుగా మారిపోయిందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని జగన్ ఎటు తీసుకువెళుతున్నారో ఎవరికీ అర్థం కావడం లేదని అన్నారు. ప్రతిపక్షాలను అణిచివేసేందుకు జీవో నెంబర్ 1 తేవడం, రాజకీయ పక్షాలపై ఆంక్షలు, కేసులు, ఫోన్ ట్యాపింగ్ వంటి వ్యవహారాలు తప్ప ముఖ్యమంత్రికి రాష్ట్రం గురించి పట్టడం లేదని చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో జగన్ అడుగడుగునా రాజీ పడుతున్నారని విమర్శించారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్రం సాధించాల్సిన హక్కుల విషయంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యం రాష్ట్రానికి శాపంగా మారిందని చంద్రబాబు నాయుడు అన్నారు. విభజన హక్కుల సాధనలో కీలకమైన చివరి కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు పొందడంలో రాష్ట్ర ప్రభుత్వ విఫలం అయ్యిందని ఆయన అన్నారు. వైసీపీ ఎంపీలు పనిచేసేది సొంత లాబీయింగ్ కోసమే కానీ, రాష్ట్రం కోసం కాదని తరువాయి 2లో

## ప్రచార వాహనం సీజ్, విడుదల

**యువగళంలో ఉత్కంఠ పరిస్థితి - పోలీసులతో మాట్లాడిన లోకేష్**

యువగళం పాదయాత్రలో గురువారం కొద్దిసేపు ఉత్కంఠ చోటుచేసుకుంది. పాదయాత్ర పలమనేరు పట్టణానికి చేరుకున్నప్పుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కాన్వాయ్ లోనున్న ఒక ప్రచార వాహనాన్ని అనుమతి లేదనే కారణంతో పోలీసులు సీజ్ చేశారు. దీంతో కార్యకర్తలు, నాయకులు ఆ వాహనానికి అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. లోకేష్ పోలీసు అధికారులతో మాట్లాడి తన వాహనాన్ని ఎందుకు సీజ్ చేశారని ప్రశ్నించారు. కొద్దిసేపు వాదనలు జరిగిన తర్వాత పోలీసులు ఆ వాహనాన్ని వదలిపెట్టారు.



## వైసీపీ పతనం ప్రారంభం

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంపై యుద్ధం మొదలైంది. పతనం తథ్యం. అందుకు నెల్లూరు నాంది పలికింది. అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం 7వ రోజు పలమనేరు చేరుకున్నారు. అక్కడ భారీ ఎత్తున హాజరైన ప్రజాసమూహాన్ని ఉద్దేశించి లోకేష్ ప్రసంగిస్తూ వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసిన సమయంలో జగన్ అందర్నీ మోసపూరిత వాగ్దానాలతో నమ్మించారన్నారు. అధికారంలోకి వచ్చాక వాటిలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని లోకేష్ చెప్పారు. రాష్ట్రంలో జే-టాక్స్ చెల్లించలేక పరిశ్రమలు అన్నీ పక్కరాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు 45 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తారని మూడేళ్లకుపైగా ఎదురుచూస్తున్నారని చెప్పారు. నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరుగుతూ పెద, మధ్య తరగతి ప్రజల జీవనాన్ని దుర్భరం చేస్తున్నాయని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాంతానికి ఎంతో కీలకమైన డ్రిప్ ఇరిగేషన్ పథకాలను అటకెక్కించారని లోకేష్ విమర్శించారు. 19 సంవత్సరాలుగా పట్టురైతులకు వస్తున్న సబ్సిడీని తొలగించారన్నారు. పంటపొలాలకు వాడే మందులు పని చేయకపోయినా జగన్ అధీనంలోని మద్యం దుకాణాలలో తయారవుతున్న మద్యం పురుగుమందుల్లా పనిచేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నాయన్నారు. 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్ర మెదలువంచి ప్రత్యేకహెూదా తెస్తానని ప్రగల్భాలు పలికిన జగన్, తన కేసులనుంచి బయటపడేందుకు ఢిల్లీలో మేడలు వంచి పని చేస్తున్నారని విమర్శించారు. సిబిఐని చూస్తే జగన్‌కు కాళ్ళు వణికి, ప్యాంటు తడిచిపోతుందని లోకేష్ ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీ కాళ్ళు పట్టుకునేందుకు జగన్ ఆరాటపడిపోతున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో వుండటమే అందుకు నిదర్శనమన్నారు. ఉద్యోగం, ఉపాధి కోల్పోయిన కార్మికులు పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారని లోకేష్ చెప్పారు. జగన్ జిల్లాకు ఒక క్రిమినల్‌ను తయారు చేస్తున్నారని లోకేష్ ఆరోపించారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డికి మరుపేరూ వీరప్పన్ అని లోకేష్ తెలిపారు. జిల్లాలో ఏ కుంభకోణం చూసినా దానివెనుక పెద్దిరెడ్డి వుంటారని ఆరోపించారు. పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ్, పెద్దిరెడ్డికి బినామీగా తరువాయి 2లో

**కాల్పుల ఘటన దారుణం**
- చంద్రబాబు నాయుడు - 2లో

**లోకేష్ సంస్కారం, పసుపు సైనికులకు గౌరవం** 3లో






## జే టాక్స్ నుంచి విముక్తి

**- ఆర్యవైశ్య ప్రముఖులకు నారా లోకేష్ హామీ -**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వ్యాపార వర్గాలకు జే టాక్స్ నుంచి విముక్తి కలిగిస్తాయని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం ఆర్యవైశ్య సామాజిక అభ్యర్థులు పలువురు లోకేష్‌ను కలిశారు. లోకేష్ మాట్లాడుతూ వైసీపీ నాయకుల వేధింపులకు ఆర్యవైశ్యులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడిపి హయాంలో ఆర్యవైశ్యులు కోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 30కోట్ల రూపాయలు మూలధనం విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అంతేగాక ఒక మంత్రి, రాజ్యసభ నామినేటెడ్ సభ్యత్వం, నలుగురు కార్పొరేషన్ చైర్మన్‌కు, 7గురు మునిసిపల్ చైర్మన్‌లు, 5 గురు మునిపల్ వైస్ చైర్ పర్సన్‌లను నియమించినట్టు వివరించారు. కార్పొరేషన్‌లకు నిధులు ఇవ్వటం లేదని విమర్శించారు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కార్పొరేషన్‌ను క్రియాశీలం చేయటంతో పాటు, తిరిగి నిధుల కేటాయింపు జరుపగలమని లోకేష్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# యువగళంకు 7వ రోజు జననీరాజనం





యువగళం పాదయాత్రలో భాగంగా పలమనేరు క్లాక్ టవర్ సెంటర్‌లో నిర్వహించిన యువనేత లోకేష్ బహిరంగసభకు జనం వెల్లువలా తరలివచ్చారు. పలమనేరు పరిసర ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజలతో బహిరంగసభ పరిసరాలన్నీ కిటకిటలాడాయి. యువనేతకు జనం జేజేలు పలికారు. కార్యకర్తల జయజయధ్వానాల నడుమ లోకేష్ యువగళం పాదయాత్ర పలమనేరు పట్టణంలోకి ప్రవేశించింది. కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి యువనేతకు ఘనంగా స్వాగతం పలికారు. లోకేష్ పలమనేరులో ప్రవేశించగానే కార్యకర్తలు కేరింతలు కొడుతూ, పూలుచల్లుతూ, బాణా సంచా కాలుస్తూ ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు యువనేతకు నీరాజనాలు పట్టారు. యువనేతతో కలిసి అడుగులు వేస్తూ జై లోకేష్ జై తెలుగుదేశం అంటూ నినాదాలతో హోరెత్తించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు టీడీపీ యువనేత నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా ముందుకు సాగుతోంది. రామాపురం ఎమ్మాస్ హాస్పిటల్ వద్ద క్యాంప్ సైట్ నుండి 7వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. పలమనేరులో యువనేత లోకేష్ పార్టీ సీనియర్ నాయకుల ఆశీర్వచనం తీసుకున్నారు. పాదయాత్ర ప్రారంభానికి ముందుకు యువనేత లోకేష్ ఆర్యవైశ్య ప్రముఖులతో సమావేశమయ్యారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక తమకు వేధింపులు తీవ్రమయ్యాయని ఆర్యవైశ్య సోదరులు ఆవేదన చెందారు. సైకోపాలనపై కలసికట్టుగా పోరాటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చిన లోకేష్ వైశ్యసోదరులకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. పలమనేరు నియోజకవర్గంలో విజయవంతంగా పాదయాత్ర ముగించుకొని మొగిలి శివార్లలో పూతలపట్టు నియోజకవర్గంలో ప్రవేశించిన లోకేష్ ఆ నియోజకవర్గ ప్రజలు అపూర్వస్వాగతం పలికారు.





## లోకేష్ సంస్కారం, పసుపు సైనికులకు గౌరవం

తండ్రి నారా చంద్రబాబునాయుడు నుంచి అబ్బిన సంస్కారం. పెద్దలను గౌరవించాలని తాత నందమూరి తారకరాముడు నేర్పిన సంప్రదాయంని తన యువగళం పాదయాత్రలో ఆచరించి చూపి అందరి అభిమానాలు చూరగొన్నారు నారా లోకేష్. ఒక కార్యకర్త నిబద్ధతని గుర్తించి గౌరవించడం ఒక్క తెలుగుదేశం పార్టీలోనే చూడగలం. దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీయే ప్రాణంగా అంటిపెట్టుకుని ఉన్న పసుపు సైనికులకు పలమనేరు పట్టణం చరణ్ ధాబా సెంటర్లో జరిగిన కార్యక్రమంలో టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదాభివందనం చేసిన అరుదైన అపురూప సన్నివేశం టీడిపి కేడర్‌కి కన్నులపండువగా కనిపించింది. ఎత్తిన పసుపు జెండా దించకుండా పనిచేస్తున్న టీడిపి సీనియర్ కార్యకర్తలైన బాల సుందరం రెడ్డి, రామకృష్ణ, రాజా రెడ్డి, వెంకటరమణ రెడ్డి, డి. ఆర్. ప్రకాష్, బీ. పి. నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, వెంకటరత్నం, దొరస్వామి నాయుడు, తంగవేలు శెట్టి, ఓబుల్ రెడ్డి, వెంకటప్ప, క్రిష్ణ గౌడ్, శీనప్ప,తిప్పారెడ్డి, నారాయణ మొదలియర్, చెంగారెడ్డి, కృష్ణమూర్తి నాయుడులకు నారా లోకేష్ పాదాభివందనం చేశారు. మీలాంటి పెద్దల తరగని అభిమానమే తెలుగుదేశం పార్టీకి శ్రీరామరక్ష అని లోకేష్



ప్రశంసించారు. ఈ సందర్భంగా టీడిపి సీనియర్ కార్యకర్తలు, ఆయురారోగ్యాలతో వందేళ్ల వర్ధిల్లు, తెలుగుజాతి ఉన్నంతవరకూ తెలుగుదేశం పార్టీకి ఎదురులేదు. యువకులైన మీ సారధ్యంలో పార్టీ మరింత బలోపేతం కావాలి, అని ఆకాంక్షించారు. విదేశాల్లో చదువుకున్న యువకుడైన లోకేష్ పెద్దలని గౌరవించడంలో తన సంస్కారాన్ని చాటారని చెప్పుకున్నారు. సాధారణ కార్యకర్తలైన తమకు పాదాభివందనం చేసి తన పెద్ద మనసు చాటుకున్న లోకేష్‌ని అభినందించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత సీఎం జగన్ మోహన్ రెడ్డి అహంకారాన్ని టీడిపి పెద్దలు గుర్తు చేసుకున్నారు. తన తండ్రికంటే పెద్ద వయస్సు, దళిత నేత, సీనియర్ రాజకీయనేత అయిన మంత్రి నారాయణస్వామి పాదాభివందనం చేస్తే కనీసం వారించకపోవడం జగన్ రెడ్డి అహంకారానికి నిదర్శనమని పెద్దలు తమలో తాము చర్చించుకున్నారు.







చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రజలకు ఇబ్బందులు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందే. ఇందుకు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం పాటుపడాలి.

– నిమ్మకాయల చిన్నరాజప్ప, మాజీ ఉప ముఖ్యమంత్రి

## టీడీపీలోకి వలసలు



వైస్సార్సీపీని వీడి టీడీపీ చేరిన ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన 80 కుటుంబాల వైస్సార్సీపీ కార్యకర్తలు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల రాజా, కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకులు పిచ్చెట్టి చంద్రమౌళి, బొల్ల కాండబాబు టీడీపీలో ప్రతీ ఒక్కరిని కుటుంబ సభ్యులుగా చూసుకొంటానని హామీ ఇచ్చిన వరుపుల రాజా, రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గంకు రుపుల రాజా లాంటి నాయకుడు ఉంటే బాగుంటుంది.

## వైసీపీ పాలన నుంచి విముక్తి కోరుతున్న ప్రజలు: కొండబాబు



వైసీపీ అరాచక రాక్షస పాలన నుండి రాష్ట్ర ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అన్నారు. వైసీపీ పాలనలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ మన కాకినాడకు కార్యక్రమంలో భాగంగా బుధవారం కొండబాబు 39 వ డివిజన్ నందు పర్యటించి డివిజన్లో నెలకొన్న ప్రజా సమస్యలు తెలుసుకుని, వైసిపి ప్రభుత్వం అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డివిజన్ మాజీ కార్పొరేటర్ మల్లిపూడి నాగ దీపిక, మెంటరావు, భాస్కర్, శివ, పొట్టి శ్రీను, జొన్నాడ వెంకట రమణ, రాజబాబు, చౌదరి, తదితరులు పాల్గున్నారు.





వైసీపీ యువనేత జగ్గంపేట శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు వైభోగుల శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.
జ్యోతుల నెహ్రూ గారి గెలుపుతోనే జగ్గంపేట ప్రాంతం అభివృద్ధి చెందుతున్న ఉద్దేశంతో త్వరలో టిడిపిలో చేరుతున్నట్టు రాబోయే ఎన్నికల్లో నెహ్రూ గారి గెలుపు కోసం పని చేస్తానన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే చంద్రబాబుతోనే సాధ్యం: చినరాజప్ప



పెద్దాపురం రూరల్ మండలం జి. రాగంపేట గ్రామం నందు పెద్దాపురం శాసనసభ్యులు శ్రీ నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే చంద్ర బాబు పాలనతోనే సాధ్యమని చినరాజప్ప అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సామాన్యుల బతుకు దుర్భరంగా మారిందన్నారు. పెట్రోల్, గ్యాస్, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు, నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు విసిగిపోయారన్నారు. రాబోయే ఎన్ని కలలో చంద్రబాబు నాయుడును సీఎం చేయాలని కోరారు. వైసిపి ప్రభుత్వంలో అందరికీ ఇబ్బందులే జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పేదవాడు ఇబ్బంది పడుతున్నాడని నిత్యావసర వస్తువుల నుంచి పెట్రోలు, డీజల్ వరకు అన్ని రేట్లు పెంచారని ఆయన మండిపడ్డారు. ప్రజలకు ఇబ్బందులు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని ఇందుకు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం పాటుపడాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని, ఇసుక, మద్యం మాఫియా రాష్ట్రంలో పేట్రేగిపోతోందని విమర్శించారు. జి రాగంపేట గ్రామం నందు వివిధ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను వారి ద్వారానే ఒక పత్రంలో నింపి సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మెయిళ్ల కృష్ణమూర్తి, కందుల విశ్వేశ్వరరావు, దూసర్లపూడి యేసు బాబు, బొడ్డు వెంకన్న, రాగాల ఉమామహేశ్వరరావు, దేవళ్ల వరప్రసాద్, దేవళ్ల సతీష్, గోరింట సతీష్, జల్దాని సుబ్రహ్మణ్యం, గాడి బాబురావు, చాగంటి గోపాలకృష్ణ, ఆడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, ఉపేంద్ర, బలుసు శ్రీనివాస్, తుమ్మల నాని, కొమ్మిరెడ్డి బుజ్జి, రేలంగి వెంకట్రావు, రేలంగి బుజ్జి, మానె రామారావు చౌదరీ, సిరినాడ బాబులు, పేరిపిరెడ్డి చంద్రశేఖర, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి పాదయాత్రను ప్రారంభించిన ముద్ర బోయిన



ముసునూరు ఎమ్మెల్సీ, జాతీయ టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతంగా సాగాలని కోరుతూ, ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో గురువారం పాదయాత్ర ప్రారంభించారు. మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గూడపాటి అజయ్ బాబు నాయకత్వంలో ఈ పాదయాత్ర విజయవాడలోని గుణదల వరకు సాగనుంది. ఈ పాదయాత్రను నూజివీడు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన వెంకటేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టిడిపి ఎస్సీ సెల్ నాయకత్వంలో పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. మాజీ జెడ్పిటిసి చిలుకూరు వెంకటేశ్వరరావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టిడిపి టి ఎన్ ఎస్ వి ప్రధాన కార్యదర్శి కూచిపూడి దేవేంద్ర, చింతలపూడి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పల్లి శ్రీనివాసరావు, చెక్కపల్లి టిడిపి దళిత నాయకులు థామస్, చెక్కపల్లి మాజీ ఉపసర్పంచ్ పెదబాబు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కాటేపల్లి ప్రసాద్, టిడిపి నాయకులు తోట ప్రభాకర్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు హయాంలో గిరిజన విద్యార్థులకు ఉన్నత విదేశీ విద్య



పశ్చిమగోదావరిజిల్లా టిడిపి ఎస్టీసెల్ ఆధ్వర్యంలో భీమవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయము నందు రాష్ట్రంలోని గిరిజనుల సమస్యలపై పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సెల్ మాజీ డైరెక్టర్ నరహరి వరప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో గిరిజన విద్యార్థుల ఉన్నత విదేశీవిద్యకు ఎన్టీఆర్ విదేశీ విద్యాదీవేన పదకం ద్వారా విదేశీ విద్యను అందించారని ప్రస్తుత వైసిపి ప్రభుత్వ ముఖ్యమంత్రి జగన్ ఎస్టీలకు ఎటువంటి సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేయకుండా గిరిజనుల అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ గిరిజనుల స్థితిగతులను మార్చాలంటే తెలుగుదేశంపార్టీతోనే సాధ్యమని రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునకు ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలని కోరారు.జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి జగన్ పరిపాలనలో గిరిజనుల భూములను అక్రమంగా ఆక్రమించుకుంటున్న వైసీపీ నాయకులను ఎదిరించిన గిరిజనులపై హత్యలు దాడులు చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బండి రాజేష్ మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళ్ళం పాదయాత్రకు రాష్ట్రంలోని ప్రజలనుండి విశేష స్పందన వస్తుందని పాదయాత్రకు గిరిజనుల మద్దతు కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న నరహరివరప్రసాద్ బృందాన్ని అభినందించారు.ఈసమావేశంలో ఎస్టీ సెల్ నాయకులు చినుకుని విజయ మానుపాటి నారాయణమ్మ మద్దుల అంకాలు గేరక రాజేశ్వరి రావుల కొండాలు కుంభం రమణబాబు కుంభం తిరుపతియ్య బండి నాగరాజు శాల నాగరాజు మానుపాటి నాగశేషు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



లోకేశ్ పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పాదయాత్ర నిరాటంకంగా సాగుతుంది.

– ఆలపాటి రాజేంద్రప్రసాద్, టిడిపి తెనాలి ఇన్‌చార్జి



## పేదలను ముంచుతున్న జగన్ పాలన : చదలవాడ

రాష్ట్రంలో వైపీసీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలను నట్టేట ముంచడమే పనిగా పెట్టుకున్న జగన్‌రెడ్డి పాలనను అంత మొందించాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు అన్నారు. బుధవారం పట్టణంలోని 11 వార్డ్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అంటూ ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చదలవాడ వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోక శ్రీనివాస్ రావు, గొట్టిపాటి జనార్ధన్ బాబు,దుద్దుకూరి ప్రసాద్,షేక్ బాజీ,షేక్ ఖలీల్,మనం సీతయ్య, మోదుగుల సుబ్బారావు, మోతుకుపల్లి శీను, ఐర్ల శ్రీనివాసరావు, ఏడుకొండలు, బాబురావు, శ్రీరామినేని ప్రసాద్, సుభాని, మొహమ్మద్ రఫీ,సైదావాలి,కడియం కోటి సుబ్బారావు, మానుకొండ జాహ్నవి, కనుమూరి లక్ష్మి, కళ్యాణం రాంబాబు, పుచ్చకాయల బసవేశ్వర రావు, ముచ్చు వీరయ్య, రాయప్ప, బంగారం, మటీనా ఖాజా, షేక్ నాగూర్, పూదోట వంశీ, సయ్యద్ బాషా,సునీల్ రాజు,అనిల్ రాజు, ఏ.వి.ఆర్, సంజీవరావు, చల్లగుండ్ల హరికృష్ణ, పరమేశ్వరరావు, సలాం,బుల్లెట్ బాషా, రామకృష్ణ, సంతోష్ రెడ్డి, పోతూరి ప్రసాద్, రమేష్, జాన్ సైదా, హనుమంతరావు, జాకీర్, యంపారాల ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడును ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డాగా మార్చిన వైసీపీ : ధూళిపాళ్ల



పల్నాడును ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డాగా వైసిపి ప్రభుత్వం మార్చుకుందని టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆరోపించారు. ఇంట్లో నిద్రపోతున్న టిడిపి నాయకుడు బాల కోటి రెడ్డిని వైసిపి గుండాలు బయటకు లాగి కాల్పులు జరిపిన ఘటననను తీవ్రంగా ఖండించారు. గతంలో బాల కోటి రెడ్డి మీద కత్తుల దాడి జరిగిన ఘటన మీద ఇప్పటికీ చర్యలు లేవు. పల్నాడులో జరిగిన ప్రతి ఘటన వెనుక జిల్లా ఎస్పీ అండదండలు ఉన్నాయన్నారు. బాల కోటి రెడ్డి మీద జరిగిన కాల్పులకు జిల్లా ఎస్పీ బాధ్యత వహించాలి, బాల కోటి రెడ్డి కత్తుల దాడి మీద చర్యలు తీసుకుంటే నేడు ఇంతటి దారుణానికి తెగబడే అవకాశం ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో జరిగే దాడులు సిఎంకి వినపడవు కనపడవు. రాష్ట్రంలో మూడేళ్ల నుండి హోమ్ శాఖ ప్రేక్షక పాత్రలోకి వెళ్ళిపోయిందన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు పరామర్శ



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో అకాల వర్షాలతో చిలకలూరిపేట నియోజకవర్గం లోని ఎడ్లపాడు, చిలకలూరిపేట మండలాల్లో పంట నష్టపోయిన రైతులను తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ పరామర్శించింది. ఖరీఫ్ లో కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి మిర్చి రైతులకు గతంలో నారా చంద్రబాబు నాయుడు పర్యటించి రైతులకు వెంటనే పంట నష్టపరిహారం చెల్లించాలని నాడు డిమాండ్ చేశారు. కానీ మొద్దు నిద్రపోతున్న జగన్ ప్రభుత్వం రైతులకు ఇప్పటివరకు పట్ట నష్టపరిహారం చెల్లించక పోగా కనీసం పంట నష్టపరిహారా అంచనాలు కూడా తయారు చేయకపోవడంతో ప్రతి మిర్చి వేసిన రైతులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితులకు వచ్చారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ రైతు సోదరులను పరామర్శించి వారికి ధైర్యాన్నిచ్చి భరోసాని కల్పిస్తూ రైతులకు నష్టపరిహారం అందే వరకు ఎలాంటి పోరాటాల కైనా తెలుగుదేశం పార్టీ సిద్ధమని రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు మీడియాకు వెల్లడించారు. గతంలో చంద్రబాబు నాయుడు పర్యటనకు వస్తున్నారని తెలిసి చిలకలూరిపేట మంత్రి విడదల రజని హడావుడిగా రైతులను పరామర్శిస్తున్నట్టుగా అప్పటికప్పుడు పర్యటనలు చేసి వారికి వెంటనే నష్టపరిహారం అందిస్తామని బూటకపు హామీలు ఇచ్చి ఆ హామీలను ఇంతవరకు నెరవేర్చకపోగా వాటిని పట్టించుకున్న దాఖలాలు కూడా కనపడటం లేదని, ఇప్పటికైనా రైతులకు జరిగిన పంట నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు .

# దళిత కాలనీలో టిడిపి నాయకుల పర్యటన



తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రావల దేవదత్ తిరువూరు రూరల్ మండలం, మునుకుళ్ళ గ్రామం ఒకటవ వార్డు, దళిత కాలనీలో పర్యటించి కాలనీ వాసులను, వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళిత కాలనీ వాసులు ప్రధాన సమస్యలు తెలుపుతూ, ఒకటవ వార్డులో, చర్చి వెనక భాగం వున్న రోడ్ అసంపూర్తిగా వుంది, వర్షం వచ్చినప్పుడు రోడ్ చివర భాగంలో వర్షపు నీళ్ళు నిలిచి పోయి ఇంట్లోకి వెళ్ళటానికి, బయటకు రావటానికి ఇబ్బందిగా వుందని తెలియజేశారు. విద్యుత్ లైట్లు సరిగా లేక పోవటం వలన, ఇంటికి వెళ్ళే దారిలో పాముల బెడద వుంది, సాయంత్రం 6 గంటల తరవాత ఇంట్లోనుంచి బయటకు రావాలి అని అన్నా ఇంట్లోకి వెళ్ళాలి అన్నా, భయబ్రాంతులకు గురి అవుతున్నాం అని మహిళలు తెలియజేశారు. విద్యుత్ దీపాల కోసం అని తీసుకు వచ్చిన స్థంభాన్ని కూడా వేరే ప్రాంతానికి తరలించి, మా మీద వివక్ష చూపించారు అని దళిత కాలనీ వాసులు అన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబాలు అని కక్ష పూరితంగా, పెన్షన్‌కు అర్హత వున్నా ఇవ్వటం లేదు అని, కేవలం రెండు గదులే వున్న ఇంట్లో కరెంట్ బిల్ 35,000 పైగా వచ్చింది అన్న సమస్యను దేవదత్ దృష్టికి తీసుకు రాగా, ఎలక్ట్రిసిటీ ఏ.ఈతో ఫోన్లో మాట్లాడి, పాత బకాయిల పేరుతో అంత మొత్తంలో బిల్లు వస్తే, రోజు కూలీ చేసుకొనే దళిత కుటుంబాలు అంత పెద్ద మొత్తంలో బిల్లులు ఎలా చెల్లించగలరని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెదురు వెంకట నర్సిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకటరెడ్డి , పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి బండి నాగముత్యం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇంజమర్ల వాసు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు గొల్లమందల కరుణాకర్, నియోజకవర్గ టీఎన్‌టియుసి అధ్యక్షులు తుమ్మలపల్లి వెంకట పుల్లారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడి శరత్, తిరువూరు టౌన్ అధ్యక్షులు కామాల రామారావు, టౌన్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



తెనాలి నియోజకవర్గం కొల్లిపర మండలం పిడపర్రు గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ, మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఖరీఫ్ సీజన్‌లో కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇప్పటివరకు పరిహారం చెల్లించలేదు. కనీసం పంటనష్టం అంచనాలు కూడా తయారు చేయలేదు.

– సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

## రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుంది : బొల్లినేని



కొండాపురం మండలం భీమవరప్పాడు పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లి నేని వెంకట రామారావు మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. సొంత పార్టీ వాళ్ల పైనే ఫోన్ ట్యాపింగ్ చేసి ఇబ్బందులు పెడుతున్నా రని ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని చెపుతున్నారంటే వారి పాలన ఏ విధంగా ఉందో తెలుస్తుంది. నియోజకవర్గంలో ఏపీ ఆర్ఆర్‌పి స్కీం కింద 107కి.మీ మేర 92 కోట్ల నిధులు మంజూరు చేయిస్తే వాటిలో ఇప్పటికీ ఇంకా పూర్తి చేయక పోగా చేసిన రోడ్లు నాసిరకంగా చేస్తున్నారన్నారు.

## వైసిపిని ప్రజలు చిత్తుగా ఓడించడం ఖాయం : నారాయణరెడ్డి



వచ్చే ఎన్నికల్లో వైసీపీని ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించడం ఖాయమని మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా పొదిలి పట్టణంలోని 1వ వార్డులో తూర్పు పాలెంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పర్యటించి ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల కష్టాలు తెలుసుకొని ఈ వైసీపీ ప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు మిగతా పన్నులతో ప్రజల ఆదాయం పెరగకపోగా పన్నులు రెండు రెట్లు పెరిగాయి అని దీనితో ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉన్నదని వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం పతనం ఖాయమని తెలియజేశారు.



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు త్రిపురాంతకం మండలంలోని వెంగాయపాలెం మరియు డీ.వి.ఎన్ కాలనీలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించిన త్రిపురాంతకం మండల టీడీపీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అండతో అక్రమ గ్రావెల్ తరలింపు : మాలేపాటి



కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ నిన్నటి రోజున కావలి నియోజకవర్గంలోని దగదర్తి బోగోలు మండలాల్లో ఉన్న గ్రావెల్ క్వారీలను పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయ రామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మాజీ డైరెక్టర్ శ్రీమతి తాళ్లపాక అనురాధతో పరిశీలించడం జరిగిందని, తడకలూరులో 15 ఎకరాలు, ఉలవపాళ్ళలో 35 ఎకరాలు విమానాశ్రయానికి కేటాయించిన భూముల్లో భారీగా గుంతలు తొవ్వి స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి అండతో వైసిపి నాయకులు ధనార్జన చేస్తున్నారని ఆయన అన్నారు. అడ్డు చెప్పిన వారిపై రౌడీయిజం చేసి కేసులు బనాయించి వారిని హింసిస్తున్నారని ఆరోపించారు. బోగోలు మండలంలో బిట్రగుంట పోలీస్‌స్టేషన్‌కి సమీపంలోనే రోడ్డుకు ఇరువైపులా 15 అడుగుల ఎత్తులో గ్రావెల్ తవ్వకాలు జరిగి ఉన్నాయని వీటికి ఆధారాలు కావాలంటే గూగుల్ మ్యాప్స్‌లో సాటిలైట్ పిక్చర్స్‌ను అధికారులు తీసుకుంటే ఎవరు ద్రోహులో తెలిసిపోతుందన్నారు. ఈ విషయంపై అధికారులకు తాను ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరంగా ఉందని, ఎమ్మెల్యే అండతోనే ఇటువంటి దారుణాలను కావలి నియోజకవర్గ ప్రజలు చూస్తున్నారని ఆయన తెలిపారు. గ్రావెల్ తోలేందుకు ప్రభుత్వానికి ఒక్క పన్నైనా కట్టారా? రసీదు చూపించగలరా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి నాయకుల మైండ్‌గేమ్‌కు తాటాకు చప్పుళ్ళకు భయపడే ప్రసక్తే లేదని, అభివృద్ధిపైన గానీ, గ్రావెల్ అవినీతిపైన గాని బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మొగిలి కల్లయ్య, మన్నవ రవిచంద్ర, ఆవుల రామకృష్ణ, జ్యోతి బాబురావు,వేగురి చంద్రశేఖర్,ఆత్మకూరి నాగరాజు,బొట్లగుంట శ్రీహరి నాయుడు,షేక్ మస్తాన్, కార్యదర్శి ఖాదర్ బాషా, కంచర్ల రఘు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, అక్కిలిగుంట సూర్యప్రకాష్, ముఖ్య నాయకులు శానం హరి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కష్టాలు తొలగాలంటే సైకిల్ రావాలి



ఒంగోలు పట్టణంలో 5వ డివిజన్ నందు "ఇదేంఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం పట్టణ నాయకులు నిర్వహించారు.డివిజన్ నందు ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి ఈ ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను పట్టణ నాయుకులు అడిగి తెలుసుకున్నారు. 5వ డివిజన్ నందు గత టిడిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు.ఈ జగన్ ప్రభుత్వంలో ఈ డివిజన్ నందు ఒక్క సీసీ రోడ్డు, ఒక్క డ్రైనేజీ కూడా కట్టకపోయినా ఈ 5 సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు మంత్రి నేను చాలా చేశాను మరలా నాకే ఓటు వేయాలని అడుగుతున్నాడు. కొంచం కూడా సిగ్గు లేకుండా మరలా ప్రజల వద్దకు వచ్చి ఏ విధంగా ఓట్లు అడుగుతున్నారు అని ప్రశ్నించడం జరిగినది.ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత బిసిలను అనగాతొక్కి చిన్నచూపు చూశారన్నారు. బిసి.ఎస్.సి, మైనారిటీ వెనకపడినా కులాలను ముందుకు తెచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందని అన్నారు.ఇక రాష్ట్రంలో ప్రజలు ఎవరు సుఖశాంతులతో లేరని సీఎం జగన్ పాలనతో ప్రజలందరూ విసిగిపోయి ఉన్నారని అన్నారు. అబద్ధాలు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ నిత్యవసర ధరలని విపరీతగా పెంచేశారని అన్నారు. ఇక ఏది వదలకుండా ఆఖరికి చెత్త పైన కూడా పనులు వేసి పేదల వెన్ను విరిచారని అన్నారు.మళ్లీ చంద్రబాబు నాయుడు అధికారం చేపడితేనే పేదలకు ప్రజలందరికీ ఎంతో మేలు చేకూరుతుందని ప్రజలకుపిలుపు నిచ్చారు. ప్రజలందరూ మళ్ళీ సుఖశాంతులతో ఉండాలంటే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ శ్రీ దామచర్ల జనార్ధన్ గారికి మద్దతుగా సైకిల్ కీ ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొఠారి నాగేశ్వరావు, డివిజన్ అధ్యక్షులు ఆవుల శ్రీను.కొఠారి రాము,కొనంకి శ్రీను, మంచాల వెంకటేశ్వర్లు, మంచాల శ్రీనివాసులు, గాలి శ్రీను,మద్దశాల రాము, బత్తుల శ్రీను, వైవీ సుబ్బారావు, పాలూరి వెంకట్సేరెడ్డి, బండారు మదన్, దాయినేని ధర్మ, కమ్మ వెంకటేశ్వర్లు, కపిల్ బాషా, టి. రవితేజ, అంబూరి శ్రీను, చుండి శ్యాము, నాగేంద్రమ్మ, టి అనంతమ్మ,షైక్ హాజీమునిషా, ఆర్ల వెంకట రత్నం, పసుపులేటి సునీతా, కత్తి పద్మ, పల్లపోతు వేంకటేశ్వర్లు, కాకర్ల ఈశ్వర్, నాపూరి కుమార్, నల్ల మోతు రమేష్, గోపు విరంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

యువనేత నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్రకు రాయలసీమలో మంచి ఆదరణ లభిస్తోంది. అది చూసి ఓర్వలేకే వైసిపి పెద్దలు విమర్శలు చేస్తున్నారు.

– అమీర్‌బాబు, టిడిపి కడప జిల్లా నేత





## బికె పార్థసారధికి అభినందన

పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం ఆర్ కొట్టాల గ్రామానికి చెందిన పుల్లప్ప చౌదరి రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినందుకు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారధిని కలిసి ధన్యవాదములు తెలియజేసిన పుల్లప్ప చౌదరి, లక్ష్మీనారాయణ, ఉపేంద్ర, నాగభూషణ, ధనుంజయ్ గౌడ్, మురళి, గంటి చంద్ర, వాల్మీకి చంద్ర, అక్బర్, చంద్రశేఖర్ నాయుడు, రాము, మధు, రాజప్ప, పాల వెంకటేష్, ముత్యాలు, ప్రశాంత్, హరికృష్ణ, పార్థు యాదవ్, ఆదిశేషు, అంజి, చంద్ర, నాగభూషణ, జావీద్, హుజూర్, రియాజ్, నాగేష్, వడ్డీ నాగప్ప, జిలాన్,తదితరులు పాల్గొన్నారు.

## బాలిరెడ్డిగారి పల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి మాజీ శాసన సభ్యులు శ్రీ శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు, తంబళ్లపల్లె మండలం, బాలిరెడ్డిగారి పల్లి గ్రామ పంచాయితీ, హరిజనవాడ నందు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల సమస్యల గురించి, అక్రమ ఇసుక విధానం గురించి, విద్యుత్ ఛార్జీలు పెంపు వంటి అనేక సమస్యల గురించి ప్రజలకు వివరించి వారి వద్ద ఈ ప్రభుత్వ పనితీరు గురించి సమాచారం సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జి సిద్దమ్మ, బేరి శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట రెడ్డి, శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సత్యవేడులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ఈరోజు సత్యవేడు మండల లో సత్యవేడు టౌన్ నందు బీసీ కాలనీలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సత్యవేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరుపబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ నరసింహ యాదవ్ , సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే హెచ్. హేమలత డాక్టర్ హెలెన్ హేమలత , ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు , మాజీ మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోండి

### నియోజకవర్గ పరిశీలకులు వైకుంఠం మల్లికార్జున



ధర్మవరం నియోజకవర్గంలో ఇదేంఖర్మ-మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మవరం నియోజకవర్గ పరిశీలకులు వైకుంఠం మల్లికార్జున టిడిపి శ్రేణులకు పిలుపు నిచ్చారు. టిడిపి కార్యాలయంలో ఆయన నియోజకవర్గ ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు,మండల నాయకులతో,ఐటిడిపి సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశమయ్యారు. ఈసందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందని, జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అరాచక, విధ్వంసకరపాలన కొనసాగుతోందని ఆయన తీవ్రస్థాయిలో వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి ప్రజలందరూ సంసిద్ధులు అయ్యారని ప్రభుత్వ వ్యతిరేక వర్గాలను ఓటు రూపంలో మలుచుకోవాలని ఆయన టిడిపి నాయకులు సూచించారు. ఈ సందర్భంగా ఇదేంఖర్మ-మనరాష్ట్రానికి కార్యక్రమము నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన పనితీరును ఆయన టిడిపి శ్రేణులను అడిగితెలుసుకున్నారు. వచ్చేది నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టిడిపి ప్రభుత్వమేనని మనందరి కష్టాలు తీరబోతున్నాయని అందుకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేయడానికి పగలు,రాత్రి కష్టపడి పనిచేయాలని ఆయన తెదేపాశ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వైకుంఠ మల్లికార్జున మాట్లాడుతూ పరిటాలశ్రీరామ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరబోతుందని అందుకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ పరిటాలశ్రీరామ్ నాయకత్వంలో పనిచేయాలని ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు.

## 'భేటీ పడావో - భేటీ బచావో' ను ప్రచారానికే పరిమితం చేయొద్దు

### జిల్లా మైనారిటీ అధ్యక్షుడు – ఖాదర్ బాషా

కమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్ మాట్లాడారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ముస్లింల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని బడ్జెట్లో మైనార్టీల విద్యా పథకానికి, మదర్సాల అభివృద్ధికి భారీగా కోత విధించారన్నారు. కేంద్ర ప్రభుత్వం 2022 - 23 వార్షిక బడ్జెట్లో 160 కోట్ల కేటాయించగా నేడు 2023 - 24 కేంద్ర బడ్జెట్లో కేవలం 10 కోట్లు మాత్రమే కేటాయించడం చూస్తుంటే ముస్లిం మైనార్టీల సంక్షేమం పైన మోడీ ప్రభుత్వ సవతి తల్లి ప్రేమ మరొకసారి బహిర్గతమైందన్నారు. మైనార్టీ విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ల కోసం 69.61 శాతం భారీ తగ్గింపు పై మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల విద్య, వారి భవిష్యత్తు ఆందోళనకరంగా, ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అనంతరం టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్ మాట్లాడుతూ నిన్నటి దినం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో కార్మికుల సంక్షేమానికి తూట్లు పొడిచే విధంగా ఉందని కేంద్రం బడ్జెట్లో అంకెల గారడీ బడ్జెట్ తప్ప కార్మికుల ప్రయోజనాలకు ఎక్కడా ఉపయోగపడే పరిస్థితి లేదని , కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ డబ్బులు కార్మిక సంఘ ప్రయోజనాలకు ఉపయోగించకుండా కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు ఉపయోగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అటు దేశంలో ఇటు రాష్ట్రంలో 2024 ఎన్నికలకు ఈ ప్రభుత్వాలకు కాలం చెల్లిందని టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి ఎన్ టి యు సి జిల్లా అధికార ప్రతినిధి దేశంరెడ్డి, తెలుగు యువత నాయకులు మస్తాన్, ఐటీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, చంద్రశేఖర్ రెడ్డి, పెద్ద రాజా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాచమల్లు చిత్తశుద్ధి నిరూపించుకోవాలి



రజని దొంగనోట్ల కేసులో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రధాన సూత్రధారుడని ఎమ్మెల్యే తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే 48 గంటల్లో నకిలీ నోట్ల వ్యవహారంని సిబిఐతో విచారించాలని లేఖ రాయాలని, లేకపోతే 48 గంటల తర్వాత ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గుట్టు విప్పుతా. రసపుత్ర రజని కర్ణాటక పోలీస్ స్టేషన్లో ఉండగా మా ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడాడు అని మీ చుట్టుపక్కన ఉన్న వారే చెబుతున్నారు. 24వ తేదీ మీడియా సమావేశంలో తనకు మీతో పాటే నకిలీ నోట్ల వ్యవహారం నాకు తెలిసిందని చెప్పిన ఎమ్మెల్యే 20వ తేదీ న ఎలా రసపుత్ర రజనీతో మాట్లాడాడు. నకిలీ నోట్ల చలామణి వ్యవహారంలో రసపుత్ర రజని ప్రతి మండలంలో ఇద్దరు నుంచి ముగ్గురిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఏర్పాటు చేసి వారితో ఈ వ్యవహారం నడిపించింది. సంచలనమైన నకిలీ నోట్ల కేసు వ్యవహారంలో ప్రొద్దుటూరు పోలీసులు కనీసం ఏ ఒక్క చర్య తీసుకోకపోవడం గమనార్హం. ముందు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి. రసపుత్ర రజినిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు , ఎమ్మెల్యే కేసును డైవర్ట్ చేస్తున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఇసుక కొరతతో తమ జీవితాలు దుర్భరం అయ్యాయని బేలుపల్లెలో భవన నిర్మాణ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం వచ్చిన వెంటనే ఉచిత ఇసుక విధానం తీసుకొస్తామని హామీ ఇచ్చాను. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## నారా లోకేశ్‌కు బ్రహ్మారథం పడుతున్న ప్రజలు



పలమనేరు నియోజకవర్గంలో నారా లోకేశ్ పాదయాత్ర జరుగుతోంది. లోకేశ్ పాదయాత్రకు ప్రజలు అడుగడుగున బ్రహ్మారథం పడుతున్నారు. నారా లోకేశ్‌కు హారతులు పట్టి ఘన స్వాగతం పలుకుతున్నారు. మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు నారా లోకేశ్‌కు పలమనేరు నియోజకవర్గంలో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## లోకేశ్‌కు 175 గుమ్మడికాయలతో దిష్టి



చిత్తూరు జిల్లా పలమనేరు పలమనేరు నియోజకవర్గంలో లోకేశ్ పాదయాత్ర గురువారం కొనసాగుతోంది. పాదయాత్ర భాగంలో కేటల్ ఫామ్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం అడుగుడుగున ప్రజలకు లోకేష్ బ్రహ్మారథం పడుతున్నారు. ఎక్కడెక్కడ మహిళలు హరుతులు పడుతున్నారు. నాగమంగలం వద్ధ 175 గుమ్మడికాయలతో దిష్టి పోవాలని పలమనేరు ప్రజలు దిష్టి తీశారు. పలమనేరులో పాదయాత్రలో ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు.

## పలమనేరులో 'సెల్ఫీ విత్ లోకేశ్' కార్యక్రమం



పలమనేరులో నారా లోకేశ్‌తో సెల్ఫీ దిగేందుకు యువత మరియు మహిళలు గురువారం ఎగబడ్డారు. నారా లోకేష్ వారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం నారా లోకేష్ వారితో సెల్ఫీ దిగారు. జై లోకేశ్ జై జై లోకేశ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# చీటింగ్ - ట్యాపింగ్ కింగ్ మేకర్ జగన్ : పయ్యావుల కేశవ్



వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, నేతలపై నిఘా పెడుతోందని మేం మొదటి నుంచి చెబుతూనే ఉన్నాం. అది నేడు నిజమైంది. ప్రతిపక్ష నేతలపైనే కాదు, చివరకు సొంత పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులపై కూడా నిఘా పెట్టారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని వైసీపీ ఎమ్మెల్యేలే స్వయంగా చెబుతున్నారని టిడిపి శాసనసభ్యుడు పయ్యావుల కేశవ్ ఆరోపించారు.అంతకంటే సాక్ష్యం ఏం కావాలి. జగన్ బండారాన్ని సొంత పార్టీ ఎమ్మెల్యేలే బయట పెడుతున్నారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ పై నేను మాట్లాడినందుకు నా సెక్యూరిటీ పూర్తిగా తొలగించారు. ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేల వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు ? ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాభివృద్ధిపై దృష్టి సారించకుండా ఫోన్ ట్యాపింగ్ లతో నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ విభాగం వాడే సాఫ్ట్ వేర్ తో పాటు అదనంగా ప్రవేట్ వ్యక్తుల ద్వారా మాల్ వేర్ తీసుకుని నిఘా పెట్టారు. అందుకు ప్రవేట్ వ్యక్తులకు డబ్బులు కూడా ముట్టజెప్పారు. గతంలో హైకోర్టు జడ్జిలపై వైసీపీ ప్రభుత్వం నిఘా పెట్టినదానిపై దేశమంతా చర్చ జరిగింది. దీనికి సంబంధించి బిల్ హైకోర్టులో ఫైల్ అయ్యింది. ఎవరిపై, ఏ సమయంలో నిఘా పెట్టాలి, ఎవరి అనుమతితో నిఘా పెట్టాలన్న నిభంధల్ని జగన్ ప్రభుత్వం ఉల్లంఘిస్తోంది. ఎవరెవరిపై నిఘా పెడుతున్నారో, ఏపి నంబర్లలపై నిఘా పెడుతున్నారో ఆ కాఫీలు హెూం సెక్రటరి, లా సెక్రటరికీ ఇస్తున్నారా? ఇవేమీ పాటించకుండా రాత్రికి రాత్రి ఆ కాఫీలు తగలెయ్యడానికి మీ దగ్గరే ఉంచుకుంటున్నారు. గతంలో పెగాసెస్ కొన్నారని టీడీపీ ప్రభుత్వంపై వైసీపీ నేతలు ఆరోపించారు. కానీ నిరూపించలేక పోయారు. డేటా చౌర్యం చేశామన్నారు, ఆ కేసు తేలిపోయింది. వైసీపీ ప్రభుత్వమే ప్రతిపక్ష పార్టీ నేతలతో పాటు చివరకు సొంత పార్టీ నేతలపై కూడా నిభంధనలకు విరుద్ధంగా నిఘా పెడుతోంది. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రతిపక్షం, అధికార పక్షం అనే తేడా లేకుండా ఎమ్మెల్యేలు నియోజవకర్గాల ఇన్ దార్జుల ఫోన్లు ట్యాపింగ్ చేసి ఎవరేం మట్లాడుతున్నారో వింటున్నారు. కాదని చెప్పే ధైర్యం వైసీపీకి ఉందా? ఎవరిపై నిఘా పెట్టారో, ఏ ఏ నంబర్లపై నిఘా పెట్టారో కేంద్ర సంస్థల చేత ఆడిట్ చేయించడానికి సిద్ధమా? నిఘా కోసం ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానిపై కూడా కాగ్ ఆడిట్ చేయించటానికి వైసీపీ ప్రభుత్వం సిద్ధమా ?

# అప్పుపుడితేనే బటన్ నొక్కుతావా? జగన్ : ఆచంట సునీత

"అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా, జగన్ రెడ్డి డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. మూడున్నరేళ్లలో ముక్కిమూలిగి కేవలం రెండుసార్లు మాత్రమే డ్వాక్రారుణమాఫీ చేసిన జగన్ రెడ్డి నవంబర్‌లో చేయాల్సిన మూడో విడత రుణమాఫీ ఇప్పటికీ చేయలేకపోయాడని మాజీ మంత్రి ఆచంట సునీత అన్నారు. అప్పులు పుడితే తప్ప బటన్ నొక్కలేని ముఖ్యమంత్రి అసహాయత, అసమ ర్థతను చూసి, డ్వాక్రామహిళలు తమకు న్యాయం చేయడని భావిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలతో తమను వంచించాడని వాపోతున్నారు. జగన్ రెడ్డికి మహిళలంటే చిన్నచూపు, డ్వాక్రాసంఘాల్ని జనసమీకరణ సంఘాలుగా మార్చాడని, జగన్ డ్వాక్రాసంఘాల్ని జనాన్ని సమీకరించే సంఘాలుగా వాడుకుంటున్నాడు. డ్వాక్రామహిళల్ని చిన్నచూపుచూస్తూ, తనస్వార్థానికి వాడుకుంటున్నాడు. అధికారం లోకి వస్తే డ్వాక్రామహిళలకు ఉన్న రూ.27వేలకోట్ల రుణాల్ని మాఫీ చేస్తానన్న జగన్, తరువాత రూ.25వేలకోట్లని మాటమార్చాడు. చివరకు వచ్చేవెడి మూడున్న రేళ్లలో రూ.12వేలకోట్ల పైచిలుకు మాత్రమే మాఫీ చేశాడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో 98లక్షల డ్వాక్రామహిళలు ఉన్నారన్న జగన్ రెడ్డి, రుణమాఫీ సమయానికి వారిసంఖ్యను 75లక్షలకు కుదించాడు. 45 ఏళ్లు నిండిన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు నెలకు రూ.3వేల చొప్పున సంవత్సరానికి రూ.36 వేలు ఇస్తానన్న జగన్ రెడ్డి, పిచ్చిపిచ్చి నిబంధనలతో ప్రతిమహిళకు రూ.18,500లు మాత్రమేఇచ్చి చేతులు దులుపుకుంటున్నాడు. జగన్ రెడ్డికి మహిళలంటే చిన్నచూపు, మహిళలకు భద్రత లేదు. డ్వాక్రామహిళలకు ఆర్థిక స్వావలంబన లేదు. జగన్ జమానాలో డ్వాక్రా సంఘా లు నిర్వీర్యమయ్యాయి, డ్వాక్రామహిళలకు కన్నీళ్లు, కష్టాలే మిగిలాయి. ప్రతి డ్వాక్రా మహిళ ఇప్పటికైనా చంద్రబాబు పాలనలో తమకుజరిగిన మంచిని, జగన్ హయాంలో తమకు జరుగుతున్న వంచన, ఎదురవుతున్న వేధింపులపై ఆలోచించుకోవాలి. చంద్రబాబు మహిళా సంక్షేమానికి లక్షకోట్లు ఖర్చుచేస్తే, జగన్ రెడ్డి గృహనిర్మాణం పేరుతో లక్షకోట్లు దోచేశాడు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో చంద్రబాబు డ్వాక్రామహిళల్ని భాగస్వాముల్ని చేసేవారు. చంద్రబాబునాయుడు డ్వాక్రామహిళలకు ఇసుకరీచ్‌ల నిర్వహణ అప్పగించి, వారి సమర్థతను మరింత పెంచాడు. డ్వాక్రామహిళలకు రూ.14,500కోట్ల రుణం ఉంటే, చంద్రబాబు పసుపు-కుంకుమకింద కోటిమందికి రూ.20,500కోట్లు ఇచ్చి, వారిపై తన కున్న అభిమానాన్ని చాటుకున్నాడు. డ్వాక్రామహిళల్ని బిల్ గేట్స్, బిల్ క్లింటన్ వంటివారికి పరిచయంచేసి, వారి పనితీరు ప్రపంచానికి తెలిసేలా చేశాడు. చంద్రబాబు నాయుడు మహిళా సంక్షేమానికి రూ.లక్షకోట్లు ఖర్చుపెడితే, జగన్ రెడ్డి గృహనిర్మాణం పేరుతో మూడున్నరేళ్లో లక్షకోట్లు దోచేశాడు. జగన్ చెప్పిన ఆసరాపథకం ఏమైం ది..ఎక్కడుంది? నవంబర్లో డ్వాక్రారుణమాఫీ కోసం నొక్కాల్సిన మీట, ఫిబ్రవరి వచ్చినా ఎందుకు నొక్కలేదు. అబద్ధాలతో జగన్ రెడ్డి డ్వాక్రామహిళల్ని వంచిస్తున్నాడు.

కోటి15లక్షల మంది డ్వాక్రామహిళలు జగన్‌ఓటమికోసం కసితో పనిచేయాలి. జగన్ రెడ్డికి చేతనైతే, దమ్ముంటే డ్వాక్రామహిళలకు చేస్తానన్న రూ.25వేలకోట్ల రుణమాఫీని తక్షణమే చేయాలని డిమాండ్ చేస్తున్నాం. దానిలో భాగంగా నవంబర్లో ఇవ్వాల్సిన మూడోవిడత రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

## ఆ సంవత్సరం ఈ రోజు

1963



రఘురాం రాజన్ జన్మదినం. భారతదేశపు ఆర్థికవేత్త, షికాగో విశ్వవిద్యాలయంలో బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో ఆచార్యుడు.

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



విద్యార్థి దశలోనే సామాజిక న్యాయం...

విద్యార్థి దశలోనే బలహీన వర్గాలకు చెందిన గీతానాథ్, ఎ.మోహన్‌లను శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో విద్యార్థి నాయకులుగా గెలిపించడం ద్వారా సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిచ్చారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

శుక్రవారం, 3 ఫిబ్రవరి 2023

## 1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



### విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు

భారతదేశ చలనచిత్ర పరిశ్రమ 100 సం॥ పూర్తి చేసుకున్న సందర్భముగా సి.ఎన్.ఎన్ - ఐ.బి.ఎన్ వారు చేసిన సర్వే ప్రకారం 2013 లో "భారతదేశ ప్రఖ్యాత నటుడిగా" 53% ఓట్లతో అన్నగారు మొదటి స్థానంలో నిలిచారు.

ఎన్.డి.టి.వి సర్వే ప్రకారం "ప్రఖ్యాత ఆంధ్రుడిగా" 73% ఓట్లతో అన్నగారు మొదటి స్థానంలో నిలిచారు.

– టి.డి.జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## రాష్ట్ర ప్రభుత్వం చేతగానితనం

కేంద్ర బడ్జెట్ పై ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నప్పటికీ రాష్ట్రానికి సంబంధించినంతవరకు తీవ్ర నిరాశను మిగిల్చిందని చెప్పాలి. బుధవారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టులకు అత్తెసరు కేటాయింపులు జరిగాయనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికంతటికి జగన్ ప్రభుత్వ వైఫల్యం కారణంగా కనిపిస్తోంది. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలు ఇప్పటికి అమలు కాకున్నా సీఎం జగన్ గట్టిగా ప్రశ్నించకపోవడంతో వాటిని కేంద్రం పక్కన పెట్టేసిందన్న విమర్శలు తలెత్తటంలో ఎటువంటి తప్పు కనిపించడం లేదు. విభజన హామీల అమలుకు ఇదే చివరి బడ్జెట్. ఈ బడ్జెట్ లో కూడా రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా నిధులు. నిర్ణయాలు ఉండేలా ప్రయత్నాలు చేయడంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైనట్టు భావించాలి. పార్లమెంట్లో 31 మంది ఎంపీలు ఉండి కూడా రాష్ట్రానికి నిధుల కేటాయింపుల్లో కేంద్రం పై ఒత్తిడి తేవడంలో వారు ఎటువంటి కృషి చేయలేదని అర్థమవుతోంది. విభజన చట్టం ప్రకారం ఏపీలోని ఏడు వెనుకబడిన జిల్లాలకు ప్యాకేజీ రావాల్సి ఉంది. బడ్జెట్లో వాటి ఊసేలేదు. రాజధాని ప్రస్తావన బడ్జెట్లో లేకపోవడం ఆశ్చర్యం కలిగించింది. పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలోని కరవు ప్రాంతాల కోసం రూ. 5,300 కోట్లు కేటాయించటం గమనించదగ్గ విషయం. సొంత కేసులు, ప్రయోజనాల పైనే మాత్రమే సీఎం జగన్, వైసీపీ ఎంపీలకు పైన మాత్రమే ఆసక్తి ఉందన్న ప్రతిపక్షాల విమర్శలలో ఎటువంటి అభ్యంతరం కనిపించడం లేదు. జగన్ పిరికివాడనీ, ఢిల్లీ వచ్చి సిబిఐ, ఈడి కేసుల మాఫీ గురించి మాట్లాడుకోవడం, అప్పుల మీద అప్పులు తెచ్చుకోవడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల గురించి ఒక్కనాడు కూడా మాట్లాడలేదన్న వారి ఆరోపణలు కూడా నిజమే అనిపిస్తుంది. వాస్తవానికి ఈ బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ లో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు కు రూ 56. 66 కోట్లు కేటాయించగా సవరించిన అంచనాల లో రూ 13.08 కోట్లకు తగ్గించడం గమనించదగ్గ విషయం. హిందుస్థాన్ షిప్ యార్డ్ లో పెట్టుబడులు మొదట్లో రూ. 100 కోట్లు కేటాయించి రూ. 10 కోట్లకు తెగ్గోసింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీకి రూ.1,050 కోట్లు కేటా యించి ఆ మొత్తాన్ని 100 కోట్లకు తగ్గించేశారు. పోర్ట్ ట్రస్ట్ కు రూ.207.99 కోట్లు ప్రతిపాదించి రూ.155.39 కోట్లకు పరిమితం చేసింది. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.910 కోట్ల పెట్టుబడులను ప్రతిపాదించి తరుణ్ రూ.603 కోట్లకు తగ్గించారు. కొన్ని ప్రాజెక్టులకు కేంద్రం నిధులు మంజూరు చేసినా దానికి సంబంధించి రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో సమీక్ష సమావేశాలలో వాటికి సమాధానం లభించకపోవడంతో కేంద్రం బడ్జెట్లో వాటిలో కోతలు విధించింది. దానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంది.

# ఏపిలో మసకబారుతున్న విద్యుత్ వెలుగులు



దృష్టికోణం

శ్రీనివాస ప్రసాద్

రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో కీలమైన విద్యుత్ రంగం ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురయింది. ఆ ప్రభావం ప్రస్తుతం పారిశ్రామికావసరాలకే పరిమితం అయినప్పటికి, క్రమేపీ గృహావినియోగ దారులపై పడే ప్రమాదం పొంచి వుంది. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ఉత్పాదక పెంపుకోసం చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగంలో చేపట్టిన చర్యలు రాష్ట్ర ప్రగతి కుంటుపడకుండా కాపాడటంలో కీలక భూమిక పోషిస్తున్నాయి. 2014వ సంవత్సరంలో విభజన నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సమార్థ్యం 9,529 మెగావాట్ లుగా వుంది. 2019 నాటికి ఆ సామర్థ్యం 19,080 మెగావాట్ లకు పెరిగింది. రాష్ట్రావిభజన జరగటం, పలు విద్యుత్ ప్రాజెక్ట్‌లు తెలంగాణ కే పరిమితం కావటం, వంటి కారణాలతో 2014 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ రంగం ప్రమాదపుటంచున వుంది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ రంగానికి వున్న ప్రాముఖ్యతను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ కనబర్చారు. ఫలితంగా ఉత్పాదక సామర్థ్యం రెట్టింపయింది. ముఖ్యంగా సహజ ఇంధన వనరులైన సౌర, పవన్ విద్యుత్ ఉత్పాదక రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. 2014 నాటికి ఏపిలో సౌర విద్యుత్ ఉత్పాదన కేవలం 57 మెగావాట్‌లు మాత్రమే వుంది. తర్వాత ఐదేళ్ళ కాలంలో 2019 నాటికి అది 2,147 మెగావాట్‌లకు చేరుకుంది. పవన విద్యుత్ ఉత్పత్తి 2014 నాటికి కేవలం 732 మెగావాట్ లు మాత్రమే. అయిదు సంవత్సరాల టీడిపి హయాంలో దానిని 2019 నాటికి 3,952 మెగావాట్‌లకు పెంచగలిగారు.ఆ రెండు రంగాలలోనే రికార్డుస్థాయిలో ఉత్పాదక పెరిగింది. ఆదే తరహాలో విద్యుత్ పంపిణీ నష్టాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. 2014 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ పంపిణీ నష్టాలు 12.10 శాతంగా వుంది. పంపిణీ నష్టాలను సమర్థంగా కట్టడి చేయగలి గారు. దీంతో 2019 నాటికి ఆ నష్టాల్ని 9.72 శాతంకు తగ్గించగలి గారు. ఒకవైపు పంపిణీ నష్టాల ద్వారా విద్యుత్ ఆదా కావటం. మరోవైపు ఉత్పాదక సామర్థ్యం పెంపు, సహజ ఇంధన వనరుల వినియోగంకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా పోయింది. అప్పట్లో పంచాయతీ రాజ్ శాఖామంత్రిగా వున్న నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ వహించి ఏపిలోని గ్రామపంచాయతీల పరిధిలోనున్న విద్యు త్ బల్బులు అన్నింటిని ఎల్ ఈ డి కి మార్చటంతో పెద్ద ఎత్తున విద్యుత్ ఆదా కావటంతో పాటు పంచాయతీలపై విద్యుత్ బిల్లుల భాగం గణనీయంగా తగ్గింది. పంచాయతీల పరిధిలో వున్న 27.52 లక్షల విద్యుత్ బల్బులను ఎల్ ఈ డి కి మార్చాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. గ్రామ పంచాయతీ లపై 1,881 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా అయి 1,138 కోట్ల రూపాయల బిల్లుల భారం తగ్గింది. గుజరాత్, రాజస్థాన్ ల తర్వాత ఈ తరహా చర్యలు చేపట్టిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో మూడేళ్ల నుండి హోంశాఖ తమ హోంకే పరిమితమైంది. వైసిపీ పల్నాడును ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డాగా మార్చుకుంది. బాలకోటిరెడ్డి మీద జరిగిన కాల్పులకు జిల్లా ఎస్పీ భాధ్యత వహించాలి.

- ధూళిపాళ్ల నరేంద్ర, మాజీ ఎమ్మెల్యే



# పల్నాడును వల్లకాడు చేస్తున్న వైసిపి : అచ్చెన్నాయుడు

పల్నాడును వైసిపీ వల్లకాడు చేస్తుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ రక్తదాహానికి ఎంతమంది టిడిపి నేతలు బలికావాలని ప్రశ్నించారు. పల్నాడు జిల్లా నర్సరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల టిడిపి అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డిపై జగన్ ముఠా హత్యాయత్నానికి తెగబడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కనుసన్నల్లోనే ఈ కాల్పులు జరిగాయన్నారు. బాలకోటిరెడ్డిపై దాడి జరగడం ఇది రెండోసారి. అయినా సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో పోలీసులు విఫలమయ్యారు. మొదటిసారి దాడికి పాల్పడిన వెంకటేశ్వర్ రెడ్డికి ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆశ్రయమివ్వడం వైసిపి నేతల విధ్వంస విధానాలకు నిదర్శనమన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడును జగన్ వచ్చిన తర్వాత వల్లకాడు చేస్తున్నారని మండిపడ్డారు. టిడిపి నేతలు, ప్రశ్నించినవారిని వరుసగా అంతమొందిస్తున్నారని దుయ్యబట్టారు. పల్నాడును అభివృద్ధి చేసిన ఘనత టిడిపికి దక్కితే గన్ కల్చర్ తీసుకువచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. స్వగ్రామం అలవాలలో ఇంట్లో నిద్రిస్తున్న



వ్యక్తిని బయటకు పిలిచి హత్యకు యత్నించడం పైశాచికత్వానికి నిదర్శనం కాదా? నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు.

# వృద్ధిరేటు సంక్షేమంపై బహిరంగ చర్చకు జగన్ సిద్ధమా?: యనమల

దొంగ లెక్కలు, బోగస్ కబుర్లతో జగన్ కామెడీ పీస్‌గా మారిపోయారని మాజీ మంత్రి, సీనియర్ టిడిపి నాయకులు యనమల రామకృష్ణుడు విమర్శించారు. కేంద్ర బడ్జెట్ బ్రహ్మాండంగా ఉందని రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రకటిస్తే... నిరాశాజనకంగా ఉందని ఎంపీ మిథున్ రెడ్డి అంటున్నారు. ప్రీబడ్జెట్ సమావేశాల్లో మేం చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకొని కేంద్ర బడ్జెట్ తయారు చారని గొప్పగా చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగితే నోరు మెదపకుండా ఇది మా గొప్పదనమంటూ చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపు జరగకపోవడానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే. కేంద్ర విద్యా సంస్థల ఏర్పాటుకు రావాల్సిన నిధులు తగ్గించారని మీకు అనిపించలేదా? విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు పరిశ్రమ, మెట్రో రైలు, రాజధాని నిర్మాణం ఊసే లేకుండా కేంద్ర బడ్జెట్ రూపొందించడం ఏపీ ప్రభుత్వం సాధించిన ఘనతగా చెప్పుకువడం సిగ్గు చేటు అన్నారు. రైతులు, మహిళలకు చేయూత పథకాల కేటాయింపు కొంత వెనకబాటు తనం వైసిపి నాయకులకు కనిపించడం లేదా? 32 మంది ఎంపీలుండీ ప్రత్యేకహోదా,పోలవరంపై కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నా ఎందుకు నోరు మెదపలేకతున్నారని ప్రశ్నించారు. జిఎస్‌డిపిలో 11.43% వృద్ధిరేటుతో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని, దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలబెట్టామన్న సీఎం జగన్ కామెడీ పీస్‌గా మారాడన్నారు. నలుగురిలో తాను నవ్వుల పాలవ్వడమే కాకుండా మొత్తం రాష్ట్రాన్నే నవ్వులపాలు చేశారన్నారు. వృద్ధి రేటు, సంక్షేమంపై సవాల్ చేస్తే పారిపోయాడు. బోగస్ కబుర్లు, దొంగలెక్కలు మానుకోండి.. వాస్తవాలను చర్చించే ధైర్యముంటే ముందుకు రండి సవాల్ విసిరారు. స్థిర రేటు గణాంకాల ప్రకారం గత 4ఏళ్లలో ఏపి జిఎస్ డిపి వృద్ధిరేటును -4%(మైనస్ నాలుగు)కు దిగజార్చారన్నారు. హార్టీకల్చర్, లైవ్ స్టాక్, ఆక్వా రంగాలు, నిర్మాణ రంగం, తయారీ రంగం, పారిశ్రామిక రంగం, ట్రేడ్ అండ్ రెస్టారెంట్, సేవారంగం మొత్తం అన్నింటినీ తిరోగమనం చేశారన్నారు. ప్రతి రంగంలోనూ మైనస్ గ్రోతే అని విమర్శించారు. జగన్ పాలనలో ఏ రంగం



చూసినా ఏమున్నది గర్వకారణం..? ప్రతి రంగంలో తిరోగమనమే. మైనస్ 4 గ్రోత్ దేశానికే ఆదర్శమంటారా..? కరెంటు ఛార్జీలు 7సార్లు పెంచడమా దేశానికే ఆదర్శమా. అన్నా కేంటీన్లు మూసేసి పేదల పొట్ట కొట్టడం దేశానికే ఆదర్శమా..? పేదల సంక్షేమ పథకాలు 39 రద్దు చేయడమా దేశానికే ఆదర్శమా అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం స్థిరధరల ప్రకారం జిఎస్ డిపిని లెక్కిస్తే, కరెంట్ ధరలతో జిఎస్ డిపిని మసిబూసి మారేడు కాయ చేస్తే జనానికి అర్థం కాదనుకోవడం మీ పిచ్చభ్రమే అన్నారు.

గత 4ఏళ్లలో తలసరి ఆదాయం ఎందుకు తగ్గింది..? కాగ్ చెప్పలేదా మీ బోగస్ భాగోతం..? ఈ నాలుగేళ్లలో ద్రవ్యోల్బణం ఎందుకింత పెరిగింది..? రూ 10లక్షల కోట్లకు అప్పులెందుకు పెరిగాయి..? తలసరి ఆదాయంలో 19వ స్థానం ఎందుకొచ్చింది..? సుస్థిర ఆర్థికాభివృద్ధి లక్ష్యాలలో 13వ స్థానం ఎందుకొచ్చింది..? విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో 13వ స్థానానికి ఏపి ఎందుకు పడిపోయింది..? మీ పాలన అంత బాగుంటే మైనస్ 4%కు వృద్ధిరేటు ఎందుకు దిగజారింది..? టిడిపి హయాంలో ఎఫ్ డిఐ లలో రెండు, మూడు స్థానాల్లో ఉన్న రాష్ట్రాన్ని 13, 19 స్థానాలకు దిగజార్చడమేనా మీరు చెప్పే వృద్ధి..? టిడిపి నాలుగేళ్లకన్నా ఈ నాలుగేళ్లలో రూ లక్షా 22వేల కోట్లు అదనంగా ఖర్చుచేశారు.. ఆ నిధులన్నీ ఏమయ్యాయి..? ఈ లక్షా 22వేల కోట్లతో నువ్వు సృష్టించిన ఆస్తులెన్ని..? మీరు తెచ్చిన ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ లక్షా, రెండు లక్షల కోట్లతో ఏం చేశావ్..? పెరిగిన ఆదాయం, తెచ్చిన అప్పులతో పైసా సంపద సృష్టించారా..? ఒక్క ప్రాజెక్టు పూర్తిచేశారా..?

ఒక్క రోడ్డు వేశారా..? ఒక్క భవనం కట్టారా..? ఈశాన్య రాష్ట్రాల స్థాయికి ఏపిని దిగజార్చిన ఘనత మీదే అని యనమల తనదైన శైలిలో ప్రభుత్వానికి ప్రశ్నలు వర్షం కురిపించారు.

# జగన్ డైరెక్షన్‌లోనే ఫోన్ ట్యాపింగ్ వెంటనే రాజీనామా చేయాలి: పట్టాభి

జగన్ సర్కార్ ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతోందని తాము చెప్పున్నదే నేడు అధికార పార్టీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బయటపెట్టిన ఆధారాలలో నిజమైందని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... తనపై తనకు నమ్మకంలేక, ప్రజా విశ్వాసం కోల్పోయిన పులివెందుల పిల్లి ఫోన్ ట్యాపింగ్‌ని నమ్ముకున్నారని విరుచుకుపడ్డారు. సీఎం ప్రమేయంతోనే నేడు రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు గతంలోనే మంత్రి పెద్దిరెడ్డి మీడియా ముఖంగా ఒప్పుకున్నారని గుర్తుచేశారు. ఇంటిలిజెన్స్ డీజీ ఫోన్ ట్యాప్ చేయిస్తే తప్పేమిటని గుడివాడ గుట్కా కొడాలినాని అంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21 ఐటీ యాక్ట్, టెలిగ్రాఫ్ యాక్ట్‌లను తుంగలో తొక్కి మరీ జగన్ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోందన్నారు. చీఫ్ సెక్రటరీ ఛైర్మన్‌గా ఉన్న కమిటీ అనుమతితోనే అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ ట్యాపింగ్ చేయాలని కేంద్రప్రభుత్వ ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ సెక్షన్ 419 (ఏ) చెబుతోందని ఆయన తెలిపారు.

వారికి తెలియకుండానే అనుమతిచ్చారా?...

పట్టాభి ఇంకా మాట్లాడుతూ... చీఫ్ సెక్రటరీ, ముఖ్యమంత్రికి తెలియకుండానే ప్రతిపక్ష, అధికారపక్ష నేతల ఫోన్ల ట్యాపింగ్‌కు అనుమతి ఇచ్చారా అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని గతంలో టీడీపీ బహిర్గతం చేస్తే ప్రభుత్వం బుకాయించిందన్నారు. 2020లో ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంపై ప్రధాని (%ప్రావీ చ్ఛుతీవఅఎత్ఖుబీశీఎఱ%)కి



చంద్రబాబు ఫిర్యాదు చేశారన్నారు. తక్షణమే కేంద్ర నిఘా సంస్థలతో దర్యాప్తుకు ఆదేశించాలని ప్రధానిని కోరారన్నారు. ఏపీలో జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించమని లేఖ రాసే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రికి ఉన్నాయా? అని నిలదీశారు.

దర్యాప్తుకు ఆదేశించే ధైర్యం లేకపోతే జగన్ రెడ్డి తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కర్ణాటకలో ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు వస్తే, అప్పటి సీఎం రామకృష్ణ హెగ్డే రాజీనామా చేశారని గుర్తుచేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు గతంలో ఫోన్ ట్యాపింగ్‌పై రాసిన లేఖపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీడీపీపై బురదజల్లడానికే గతంలో ప్రభుత్వం పెగాసస్ ఆరోపణలు చేసిందన్నారు. పెగాసస్‌పై అసెంబ్లీలో కమిటీలు వేసి, చర్చలు జరిపిన జగన్ సర్కార్ చివరకు చేతులెత్తేసి, నేడు తానే స్వయంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతోందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌కు వినియోగించే చట్టవ్యతిరేక సాఫ్ట్‌వేర్‌ను ఎవరి దగ్గర నుంచి ఎంతకు కొన్నారనే దానిపై కూడా దర్యాప్తు జరగాలని పట్టాభిరామ్ డిమాండ్ చేశారు.



నరసరావుపేట నియోజకవర్గంలో కాల్పుల్లో గాయపడి చికిత్స పొందుతున్న రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షుడు వెన్న బాలకోటిరెడ్డిని పరామర్శించిన టీడీపీ బృందం

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఏడు అంశాలకు కేంద్రం అత్యధిక ప్రాధాన్యత నిచ్చింది. యువతకు మరిన్ని అవకాశాలు, ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేసింది. అవకాశాలను వినియోగించుకొని ఆర్థిక సాధికారత సాధిస్తాం.
- నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక మంత్రి

# అదానీ అంశం : అట్టుడికిన రాజ్యసభ



న్యూఢిల్లీ: గురువారం పార్లమెంట్ ప్రారంభంకాగానే రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలోని ఉమ్మడి ప్రతిపక్షం అదానీ గ్రూపుపై జాయింట్ పార్లమెంట్ కమిటీ లేదా సీజేఐ ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. అంతకుముందు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షాలు అదానీ అంశంపై చర్చకు డిమాండ్ చేయడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. బుధవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ 2023-24ను సమర్పించారు. ఇది 2024 ఎన్నికలకు ముందు ప్రస్తుత ప్రభుత్వ చివరి పూర్తి బడ్జెట్ కూడా. బడ్జెట్‌లో ప్రభుత్వం మూలధన వ్యయాన్ని విస్తరించే చర్యలపై దృష్టి సారించింది. గ్రీన్ గ్రోత్, యూత్ పవర్, సమ్మిళిత అభివృద్ధితో సహా వివిధ ప్రాధాన్యతలతో ముడిపడి ఉంది. ప్రస్తుత సంవత్సరం ఆర్థికవృద్ధి 7%గా అంచనా వేయగా, ఇది "అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో అత్యధికం" అని కేంద్ర ఆర్థిక మంత్రి హైలైట్ చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభమై ఏప్రిల్ 6 వరకు 66 రోజుల పాటు సాధారణ విరామంతో 27 సమావేశాలతో కొనసాగుతాయి. గుజరాత్‌కు చెందిన అదానీ గ్రూప్‌పై అమెరికా ఆధారిత షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఎదురుదెబ్బ తీసింది. గత బుధవారం హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రెండేళ్ళ విచారణ తర్వాత "అదానీ గ్రూప్: హౌ ది వరల్డ్స్ 3వ రిచెస్ట్ మ్యాన్ ఈజ్ పుల్లింగ్ ది లార్జెస్ట్ కాన్ ఇన్ కార్పోరేట్ హిస్టరీ" అనే శీర్షికతో ఒక నివేదికను ప్రచురించడంతో అదానీ గ్రూప్ స్టాక్‌లు పతనమయ్యాయి. దాని "గణనీయమైన రుణం" గురించి ఆందోళన వ్యక్తం చేసింది. . ఆర్థిక పరిశోధకుడు, షార్ట్ సెల్లర్ కూడా దశాబ్దాలుగా స్టాక్ మానిప్యులేషన్, మోసానికి పాల్పడ్డారనవ ఆరోపించారు. అయితే, అదానీ గ్రూప్ అన్ని ఆరోపణలను ఖండించింది. ఈ నివేదికను హానికరమైనది అబద్ధాలతో కూడినది అని పేర్కొంది. ఈ అంశమే ఇప్పుడు భారత్ రాజకీయాలను కుదిపేస్తోంది. ప్రతిపక్షాలకు హిండెన్‌బర్గ్ మంచి శస్త్రాన్నే అందించారు. అదానీ గ్రూప్‌పై జేపీసీ లేదా సీజేఐ పర్యవేక్షణలో విచారణ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, శివసేనకు చెందిన ప్రియాంక చతుర్వేది, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన సంజయ్ సింగ్ సహా తొమ్మిది మంది ఎంపీలు అదానీ గ్రూప్ స్టాక్ రూట్, మిలియన్ల కొద్దీ చిన్నవారిపై దాని ప్రభావం గురించి చర్చించడానికి సాధారణ వ్యాపారాన్ని నిలిపివేయాలని కోరుతూ రూల్ 267 కింద నోటీసులిచ్చారు. పెట్టుబడిదారులు అలాగే కోట్లాది మంది భారతీయులు కష్టపడి సంపాదించిన పొదుపులు ఎల్‌ఐసీ పెట్టుబడుల విలువను కోల్పోయే ప్రమాదంలో ఉన్నాయి. నోటీసులు సక్రమంగా లేవని ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు తమ స్థానాల్లోనే లేచి నిరసనకు దిగారు. ధంకర్ హౌస్‌లో ఆర్డర్ కోసం పిలుపునిచ్చారు, అయితే ఎంపీలు తమ డిమాండ్లను లేవనెత్తడం కొనసాగించారు. ఎంపీలు ఆందోళన విరమించక పోవడంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు.

## హౌరాలో అగ్నిప్రమాదం

- 20 దుకాణాలు దగ్ధం

హౌరా: పశ్చిమ బెంగాల్ హౌరా జిల్లాలో గురువారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో కనీసం 20 దుకాణాలు దగ్ధమైనట్లు అగ్నిమాపక అధికారి తెలిపారు. బగ్నాన్ సెంట్రల్ బస్టాండ్‌కు ఆనుకుని ఉన్న రిజిస్ట్రీ గలి ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని ఆయన తెలిపారు. నాలుగు అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగి రెండు గంటల తర్వాత మంటలను అదుపులోకి తెచ్చినట్లు అగ్నిమాపక అధికారి తెలిపారు. ఒక దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇతర వాణిజ్య సంస్థలకు వ్యాపించాయని అగ్నిమాపక, పోలీసు అధికారులు అనుమానిస్తున్నారు. తదుపరి విచారణ కొనసాగుతోంది. కోటి రూపాయలకు పైగా విలువైన వస్తువులు దగ్ధమైనట్లు దుకాణదారులు పేర్కొనగా, నష్టాల సంఖ్యను నిర్ధారించే ప్రక్రియ కొనసాగుతోంది.

## మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్

భారతదేశం తిరిగి అధిక వృద్ధి పథంలో దూసుకుపోతోందని ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ పనగారియా అన్నారు. 2027-28 నాటికి భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని నీతి ఆయోగ్ మాజీ ఛైర్మన్ అభిప్రాయపడ్డారు. "ప్రస్తుతం భారతదేశం ఎక్కడ ఉందో చూస్తే, అది 7 శాతం ప్లస్ రకమైన వృద్ధి రేటుకు తిరిగి రావాలని నా భావన" అని ఆయన అన్నారు.

## హిమపాతానికి ఇద్దరు పోలీస్ పర్యాటకులు మృతి



శ్రీనగర్: గుల్‌మార్గ్‌లోని స్కీ రిసార్ట్‌లోని అఫర్వాత్ శిఖరాన్ని హిమపాతం తాకినట్లు సమాచారం. సంఘటన జరిగిన వెంటనే బారాముల్లా పోలీసులు ఇతర ఏజెన్సీల సహాయంతో రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. జమ్మూ కాశ్మీర్‌లోని గుల్‌మార్గ్‌లోని ప్రసిద్ధ స్కీ రిసార్ట్ ఎగువ ప్రాంతాలను బుధవారం భారీ హిమపాతం తాకి ఇద్దరు పోలిష్ పర్యాటకులు మరణించారు. 21 మంది స్కీయర్లు చిక్కుకుపోయారని, వారు "నో గో జోన్" గా ప్రకటించిన వాలుల నుంచి రక్షించారని పోలీసులు తెలిపారు. హిమపాతం వీడియోల్లో మంచు కురుస్తున్నందున ప్రజలు ప్రాణాల కోసం పరిగెడుతున్నట్లు చూపించారు.

# నిందితుడు మరణిస్తే వారసుల నుంచి జరిమానా : కర్ణాటక హైకోర్టు



బెంగళూరు: పిటిషనర్ మరణించినా కోర్టు ఆదేశాల మేరకు జరిమానా చెల్లించే బాధ్యత నుంచి మినహాయింపు పొందబోరని హైకోర్టు ధర్మాసనం స్పష్టంచేసింది. హాసన్‌కు చెందిన దివంగత తొట్టిలే గౌడ వేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ శివశంకర్ అమరన్నవర్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కర్ణాటక హైకోర్టు ఒక ముఖ్యమైన తీర్పులో ఆస్తి నుంచి లేదా నిందితుడి మరణానంతరం వారసత్వంగా పొందిన వారసుల నుంచి జరిమానా వసూలు చేయవచ్చని పేర్కొంది. పిటిషనర్ మరణించినా కోర్టు ఆదేశాల మేరకు జరిమానా చెల్లించే బాధ్యత నుంచి మినహాయింపు పొందబోరని ధర్మాసనం పేర్కొంది. కేసును కొనసాగించాలని పిటిషనర్ మరణించిన తర్వాత కుటుంబ సభ్యులెవరూ పిటిషన్ సమర్పించలేదు. దివంగత తొట్టిలే గౌడ తరఫు న్యాయవాది చట్టపరమైన వారసులు పిటిషన్‌ను కొనసాగించడానికి ఇష్టపడరని పేర్కొన్నారు. ఆస్తి వారసుడు జరిమానా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్ మరణించిన నేపథ్యంలో అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. జరిమానా మొత్తాన్ని ఆస్తి నుండి లేదా ఆస్తి వారసుల నుండి వసూలు చేయాలని కోర్టు ఆదేశించింది.

## దాడి కేసులో నిందితులు నిర్దోషులుగా తీర్పు

థానే: దోపిడీ, దాడి కేసులో ప్రాసిక్యూషన్ స్వతంత్ర సాక్షులను విచారించడంలో విఫలమైందని ఐదుగురు వ్యక్తులను మహారాష్ట్రలోని థానే కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఆరోపించిన కేసులో కఠినమైన మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద విచారిస్తున్న ఈకేసు విచారణ జరిగింది. ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి అమిత్ ఎం షెటే జారీచేసిన ఆదేశాలలో అనుమానాస్పద ప్రయోజనాన్ని అందించడం ద్వారా నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ, మరే ఇతర కేసులో అవసరమైతే తప్ప వారిని వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు.

# కాలం చెల్లిన మందులకు నిప్పు

బారాబంకీ: ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీలో కాలం చెల్లిన మందులతో పాటు ఉన్న చెత్తకు నిప్పు పెట్టడంతో ఆ పొగ పీల్చి 11 మంది పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారు. 'కమ్హారియా లోని ప్రైవేటు పాఠశాలో చెత్తకు నిప్పు పెట్టారు. అందులో కాలం చెల్లిన మందులు ఉన్నాయి. అవి రసాయనాలను విడుదల చేయడంతో 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారు. వారిని ఆసుపత్రికి తరలిచ్చాం. నిప్పు పెట్టిన వారిని పట్టుకొన్నామని సర్కిల్ సీఐ నవీన్‌కుమార్ తెలిపారు.

## లెఫ్ట్ రైట్‌లం కాము. జాతీయవాదులం : ఆర్ఎస్ఎస్

జైపూర్: తమ సంస్థ ఎటువంటి రాజకీయ ప్రవృత్తి లేకుండా దేశ ప్రయోజనాల కోసం పనిచేస్తుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నాయకుడు దత్తాత్రేయ హొసబాలే అన్నారు. "మేము రైట్ వింగ్ లేదా లెఫ్ట్ వింగ్ కాదు. మేము జాతీయవాదులం. సంఘ్ దేశ ప్రయోజనాల కోసం మాత్రమే పని చేస్తా"మని హొసబాలే చెప్పారు.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/



2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో నిలబడుతున్నా. ఈ నెల 15 నుంచి ప్రచారం ప్రారంభిస్తా. దీనికి సంబంధించి ఒక వీడియోను త్వరలో విడుదల చేస్తాం.

– నిక్కి హేలీ, రిపబ్లికన్ పార్టీ

# సంయుక్త విన్యాసాలకు ధీటైన సమాధానం

## దక్షిణ కొరియా, అమెరికాలకు ఉత్తర కొరియా హెచ్చరిక



సియోల్: దక్షిణ కొరియాతో అమెరికా సంయుక్త సైనిక విన్యాసాలను విస్తరిస్తున్నందుకు "కఠినమైన ప్రతిచర్య" ఉంటుందని ఉత్తర కొరియా గురువారం హెచ్చరించింది. దక్షిణ కొరియా మిత్రదేశాలు ఉద్రిక్తతలను మరింత తీవ్రతకు పెంచేలా రెచ్చగొడుతున్నాయని తీవ్రస్వరంతో పేర్కొంది. అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ప్యోంగ్యాంగ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్ర పదజాలంతో ఒక ప్రకటన చేసింది. సియోల్‌లో కొరియా ద్వీపకల్పంలో ఫైటర్ జెట్లు, విమాన వాహక నౌకలు సహా అధునాతన సైనిక ఆస్తుల విస్తరణను పెంచుతోందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దక్షిణ కొరియాతో అమెరికా ఉమ్మడి సైనిక శిక్షణ, కార్యాచరణ ప్రణాళికను బలపరుస్తోంది. దక్షిణ కొరియా పశ్చిమ జలాలపై బుధవారం దక్షిణ కొరియా యుద్ధ విమానాలతో జరిపిన విన్యాసంలో అమెరికా బాంబర్లు మరియు ఎఫ్ -22 మరియు ఎఫ్-35 ఫైటర్ జెట్లను తాజా బలప్రదర్శనలో నడిపినట్లు దక్షిణ కొరియా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉత్తర కొరియా అణ్వాయుధాలను ఉపయోగిస్తే తమ ప్రతిస్పందనకు పదును పెట్టే లక్ష్యంతో అమెరికా, దక్షిణ కొరియా కూడా ఈ నెలలో అనుకరణ బలప్రదర్శన నిర్వహించాలని యోచిస్తున్నాయి. ఉత్తర కొరియా సైనిక ప్రదర్శనలను చూసేందుకు జపాన్ ఇంటెల్ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. రష్యా, చైనాలు దగ్గరవుతున్న కొద్దీ నాటో చీఫ్ ఎక్కువ మంది 'స్నేహితులను' కోరుకుంటున్నారు. ఉత్తర కొరియా రాజధానిలో లాక్‌డౌన్‌ను ఎత్తివేసినట్లు రష్యా రాయబార కార్యాలయం తెలిపింది. ఉక్రెయిన్‌కు ట్యాంకులను పంపాలన్న అమెరికా నిర్ణయంపై ఉత్తర కొరియా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. మిత్రదేశాల కసరత్తుల విస్తరణ కొరియా ద్వీపకల్పాన్ని "భారీ యుద్ధ ఆయుధాగారం, మరింత క్లిష్టమైన యుద్ధ ప్రాంతం"గా మార్చే ప్రమాదం ఉందని ఉత్తర కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. "అత్యంత అపారమైన అణుశక్తి"తో మిత్రదేశాల ద్వారా ఎటువంటి స్వల్పకాలిక లేదా దీర్ఘకాలిక సైనిక సవాలును ఎదుర్కోవడానికి ఉత్తరాది సిద్ధంగా ఉందని ప్రకటన పేర్కొంది. "అమెరికా మరియు దాని సామంత బలగాల నిర్లక్ష్య సైనిక ఘర్షణ విన్యాసాలు, శత్రుచర్యల కారణంగా కొరియన్ ద్వీపకల్పం ప్రాంతంలో సైనిక, రాజకీయ పరిస్థితులు తీవ్ర రెడ్ లైన్‌కు చేరుకున్నా"యని చెప్పారు. దశాబ్దాలుగా ఉత్తర కొరియా, దక్షిణ కొరియాతో సంయుక్త రాష్ట్రాల సంయుక్త సైనిక విన్యాసాలను సంభావ్య దండయాత్రకు రిహార్సల్స్‌గా అభివర్ణించింది. అయినప్పటికీ మిత్రదేశాలు ఆ కసరత్తులను రక్షణాత్మకంగా అభివర్ణించాయి. మిత్రదేశాలు సంవత్సరాలుగా తగ్గించిన పెద్దస్థాయి శిక్షణను తిరిగి ప్రారంభించడంతో ఉత్తర కొరియా గత సంవత్సరం తన సొంత ఆయుధ ప్రదర్శనలు పెంచింది. ఉత్తర కొరియా చర్యల్లో క్షిపణి, ఫిరంగి ప్రయోగాలున్నాయి, ఇది తమ భూభాగంపై దాడులుగా దక్షిణ కొరియా అభిప్రాయపడుతోంది. "కొరియా ద్వీపకల్పం, దాని పరిసర ప్రాంతాల్లో యుఎస్ వ్యూహాత్మక ఆస్తులను ప్రవేశపెట్టడం కొనసాగిస్తే, ఆ చర్యల విరోధక కార్యకలాపాలను స్పష్టం చేస్తామని ఉత్తర కొరియా ప్రకటించింది.

# పాలస్తీనా కవ్వింపుతో వైమానిక దాడులు

## ఇజ్రాయెల్ ధ్రువీకరణ



గాజా సిటీ: పాలస్తీనా భూభాగం నుంచి రాకెట్‌ను అడ్డగించిన కొన్ని గంటల తర్వాత సెంట్రల్ గాజా స్ట్రిప్‌పై వైమానిక దాడులను ఇజ్రాయెల్ గురువారం ధ్రువీకరించింది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ఒక ట్వీట్‌లో, 'గురువారం తెల్లవారుజామున గాజా నుంచి ఇజ్రాయెల్‌లోకి రాకెట్ ప్రయోగానికి ప్రతిస్పందనగా, ఐడీఎఫ్ ఫైటర్ జెట్‌లు దాడులకు దిగా"యని తెలిపింది గాజా నుంచి వెలువడే అన్ని ఉగ్రవాద కార్యకలాపాలకు ఐడీఎఫ్ హమాస్‌ను బాధ్యులను చేస్తుందని, ఇజ్రాయెల్‌పై భద్రతా ఉల్లంఘనల పరిణామాలను ఎదుర్కొంటుందని మరో ట్వీట్‌లో పేర్కొంది. ఈ దాడుల తర్వాత గాజా నుంచి కొత్త రౌండ్ల రాకెట్‌లు ప్రయోగించారు. గాజా నగరం నుంచి తెల్లవారుజామున 3:15 గంటలకు (0115 జీఎంటీ) తాజా పేలుళ్లు వినిపించాయి. స్థానిక భద్రతా వర్గాలు, సాక్షుల ప్రకారం, మొదటగా దాడులు కనీసం ఏడు పాలస్తీనా ఇస్లామిస్ట్ ఉద్యమం హమాస్ సాయుధ విభాగమైన ఎజెడిన్ అల్-కస్సామ్ బ్రిగేడ్స్ శిక్షణ కేంద్రాన్ని ఏడుసార్లు తాకింది. సెంట్రల్ గాజా స్ట్రిప్‌లోని అల్ మఘాజీ శరణార్థి శిబిరంలో ఈ కేంద్రం ఉంది. స్థానిక భద్రతా వర్గాల ప్రకారం, ఇజ్రాయెల్ సైన్యం రెండో రౌండ్ వైమానిక దాడులు గాజా నగరానికి నైరుతి దిశలో ఉన్న అల్-కస్సామ్ బ్రిగేడ్స్ శిక్షణా కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నాయి. మొదటి వైమానిక దాడి తరువాత, ఏఎఫ్‌పీ రిపోర్టర్ గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్‌లోకి మరో రెండు రాకెట్లను కాల్చడాన్ని చూశాడు. అనేక రాకెట్లను వివిధ ప్రదేశాల నుంచి కాల్చినట్లు సాక్షులు చెప్పారు.

2.3 మిలియన్ల జనాభా కలిగిన గాజా, 2007లో హమాస్ అధికారం చేపట్టినప్పటి నుంచి ఇజ్రాయెల్ దిగ్బంధంలో ఉంది.

## బ్లింకెన్‌తో దోవల్ కీలక చర్చలు

వాషింగ్టన్: అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్‌తో భారత్ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు విస్తృత శ్రేణి ప్రపంచ, ప్రాంతీయ సమస్యలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నారు. ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యంపై మరింత లోతుగా చర్చించారు. ఇజ్రాయెల్, ఈజిప్ట్ సహా మధ్యప్రాచ్య దేశాల పర్యటన నుంచి వచ్చిన బ్లింకెన్ బుధవారం దోవల్‌ను కలిశారు. "గ్లోబల్ సవాళ్లను పరిష్కరించడానికి భారతదేశంతో అమెరికా సహకారాన్ని విస్తరిస్తోంది" అని బ్లింకెన్ సమావేశం తర్వాత ట్వీట్‌లో తెలిపారు.

## బైడెన్ వెకేషన్ హోమ్‌లో ఎఫ్‌బీఐ సోదాలు

వాషింగ్టన్ : డెలావేర్‌లోని రెహోబోత్ బీచ్‌లోని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు చెందిన వెకేషన్ హోమ్‌లో ఎఫ్‌బిఐ అధికారులు సోదాలు నిర్వహించారు. బైడెన్ వ్యక్తిగత న్యాయవాది బుధవారం ఈ విషయం చెప్పారు. ఆయన దగ్గర ఏమైనా రహస్య పత్రాలున్నాయోమోనని ఎఫ్‌బీఐ అధికారులు పరిశీలిస్తున్నారు. బైడెన్‌కు సంబంధించిన ప్రదేశాల్లో కనీసం ఇద్దరు సోదాలు నిఎర్వహించినట్లుగా తెలుస్తోంది. అయితే ఆ వెకేషన్ హోమ్‌లో ఏమైనా ఆధారాలు లభించిందీ లేనిదీ తెలియరాలేదు. ఈ గృహంలో ప్రణాళికాబద్ధంగా ఎఫ్‌బిఐ బృందం సోదాలు నిర్వహించిందని బైడెన్ వ్యక్తిగత న్యాయవాది బాబ్ బాయర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎఫ్‌బిఐ ప్రామాణిక విధానాల ప్రకారం, కార్యాచరణ భద్రత, సమగ్ర ప్రయోజనాల దృష్ట్యా ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా జరిగిన ఈ సోదాలకు తము సంపూర్ణంగా సహకరించామని బాయర్ పేర్కొన్నారు.

## బంగ్లాకు 4.7 బిలియన్ డాలర్ల రుణానికి ఐఎంఎఫ్ ఆమోదం

ఢాకా: బంగ్లాదేశ్‌కు 4.7 బిలియన్ డాలర్ల రుణ ప్యాకేజీపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంతకం చేసింది. ఇంధనం, ఆహార ఖర్చులకు ఈ సాయాన్ని అందిస్తోంది. బంగ్లాదేశ్, ఇతర దక్షిణాసియా దేశాలు శిలాజ ఇంధన దిగుమతులపై ఆధారపడి ఉన్నాయి, ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తరువాత జీవన వ్యయాలు పెరగడంతో ఆర్థిక పరిస్థితులు దెబ్బతిన్నాయి. బంగ్లాదేశ్‌లో పరిస్థితులను అనుసరించి ఈ రుణాన్ని మంజూరు చేయాలని ఐఎంఎఫ్ నిర్ణయించింది.

## భారత్‌లో జనరల్ అటామిక్స్ మూడు ప్రాజెక్టులు



వాషింగ్టన్: భారత్‌లో మూడు కీలక ప్రాజెక్టులకు జనరల్ అటామిక్స్ ప్రారంభించింది. అమెరికాకు చెందిన జనరల్ అటామిక్స్ ప్రధాన ఇంధన, రక్షణ సంస్థ. ఈ మూడు ప్రాజెక్టుల్లో కృత్రిమ మేధస్సు, డ్రోన్‌లు, సెమీకండక్టర్ల రంగంలకు చెందినవని కంపెనీ అధికారి ఒకరు తెలిపారు. భారత్‌లో క్లిష్టమైన అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల రంగంపై అమెరికా చొరవ చూపుతోంది. భారత్ ఫోర్జ్‌తో, జనరల్ అటామిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్ (జీఏఏఎస్ఐ) ఏరోస్ట్రక్చర్ తయారీలో కీలకమైన రంగంలో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో తరువాతి తరం సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి భారతీయ కృత్రిమ మేధస్సు (ఏఐ) కంపెనీ 114 ఏఐతో భాగస్వామ్యం కుదుర్చుకుంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వాట్సప్ త్వరలో 'బ్లాక్' షార్ట్‌కట్ ఫీచర్‌ను ప్రవేశపెట్టనుంది. దీని ద్వారా నోటిఫికేషన్స్‌లోంచే అవతలివారిని బ్లాక్ చేయొచ్చు. అయితే అందరినీ బ్లాక్ చేయటానికి కుదరదు.

# 5జీతో సైబర్ నేరాల ముప్పు

## ఐపీఎస్ అధికారుల నివేదికలో వెల్లడి




గతేడాది చివర్లో 5జీ నెట్‌వర్క్ సేవలు దేశ వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. దీంతో మొబైల్ నెట్‌వర్క్ సంస్థలు పలు నగరాలకు ఈ సేవలను విస్తరిస్తున్నాయి. 5జీ నెట్‌వర్క్‌తో వేగవంతమైన ఇంటర్నెట్ సేవలతోపాటు ఇతర నెట్‌వర్క్ ఆధారిత సేవల్లో వేగం పెరుగుతుందని. డిజిటల్ ప్రపంచంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని టెలికాం రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు స్మగ్లర్లు, ఆర్థికపరమైన నేరగాళ్లు, ఉగ్రవాద సంస్థలకు ఇది వేదికగా మారే అవకాశం ఉందని భద్రతా వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ మేరకు పలువురు ఐపీఎస్ అధికారులు ఢిల్లీలో జరుగుతున్న రాష్ట్రాల డీజీపీ, ఐజీపీల సమావేశంలో 5జీ నెట్‌వర్క్‌పై ఒక నివేదికను సమర్పించారు. ఈ సమావేశంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్ పాల్గొన్నారు. ఇంతకీ ఐపీఎస్ అధికారులు 5జీ నెట్‌వర్క్‌కు సంబంధించి ఏయే అంశాల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 5జీ నెట్‌వర్క్ సాయంతో హెచ్‌టీటీపీ, ట్రాన్స్‌పోర్ట్ లేయర్ సెక్యూరిటీ వంటి ఇంటర్నెట్ ప్రోటోకాల్స్‌ను సైబర్ నేరగాళ్లు సులభంగా యాక్సెస్ చేసి వాటి సాంకేతిక వ్యవస్థలలోకి మాల్‌వేర్‌ను పంపి సైబర్ దాడులకు పాల్పడే అవకాశం ఉందని నివేదికలో పేర్కొన్నారు. క్రిప్టో కరెన్సీ లేదా బ్యాంకింగ్ వ్యవస్థల్లో 5జీ నెట్‌వర్క్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పలు సందర్భాల్లో సైబర్ నేరాలు జరిగిన తీరును గుర్తించడం సంక్లిష్టంగా మారుతుందని తెలిపారు.

### సలహాలు




## ఇన్‌స్టా, ఫేస్‌బుక్ సెటింగ్స్ ఒకేచోట

మెటా కొత్తగా అకౌంట్ సెంటర్‌ను ప్రవేశపెట్టనుంది. వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, సెక్యూరిటీ, యాడ్ ప్రిఫరెన్సుల వంటివన్నీ ఈ సెంటర్‌లోనే ఉంటాయి. దీంతో వివిధ యాప్‌లు వాడేవారికి సెటింగ్స్‌ను మేనేజ్ చేసుకోవటం తేలికవుతుంది. ఉదాహరణకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను అకౌంట్ సెంటర్‌కు జోడించుకున్నారనుకోండి. వాటికి సంబంధించిన యాడ్ టాపిక్ ప్రిఫరెన్సులను తేలికగా నిర్ణయించుకోవచ్చు. అకౌంట్ సెంటర్‌లో మార్చుకుంటే రెండింటికీ వర్తిస్తుంది. కావాలనుకుంటే తమ ఖాతాలను ఈ సెంటర్‌లో వేర్వేరుగానూ ఉంచుకోవచ్చు. ఇందుకోసం అదే అకౌంట్స్ సెంటర్‌కు ఒకటి కన్నా ఎక్కువ ఖాతాలను యాడ్ చేసుకోవాల్సి ఉంటుంది. తమకు ఇష్టం లేని యాడ్స్‌ను తక్కువగా, ఇష్టమైన యాడ్స్‌ను ఎక్కువగా చూసేలా సెటింగ్స్‌ను మార్చుకోవటానికి వీలు కల్పించనుంది.

### గాడ్జెట్స్




**ఈ అమెజాన్‌లో** ఈ 43 ఇంచుల 4K రెజల్యూషన్ డిస్‌ప్లే టీవీ ధర రూ.28,999గా ఉంది. ఆండ్రాయిడ్ టీవీ ఆపరేటింగ్ సిస్టమ్, డాల్బీ ఆడియోకు సపోర్ట్ చేసే 24వాట్ల స్పీకర్లను ఈ వన్‌ప్లస్ 43వై1ఎస్ టీవీ కలిగి ఉంది.



**ఫేస్‌బుక్ పేరెంట్** కంపెనీ మెటా అదిరిపోయే స్పెసిఫికేషన్లతో ప్రీమియమ్ వర్చువల్ రియాలిటీ హెడ్‌సెట్‌ను లాంచ్ చేసింది. మెటా క్వెస్ట్ ప్రో పేరుతో ఈ వీఆర్ హెడ్‌సెట్‌ను మెటా కనెక్ట్ విడుదల చేసింది. మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ ఈ హెడ్‌సెట్‌ను ఆవిష్కరించారు.

**లెనోవో ల్యాప్టాప్** 15.6 ఇంచుల డిస్ ప్లేతో మనకు లభిస్తుంది. ఈ లెనోవో ల్యాప్టాప్ 11 వ తరానికి చెందినది. ఇది 8 జీబీ ర్యామ్, 256 జీబీ ఎస్ఎస్ డీ మెమెరీతో అందుబాటులోకి వస్తుంది. ఈ ల్యాప్టాప్ ప్రస్తుతం 41 శాతం తగ్గింపుతో లభిస్తుంది.



**కాలంతో పాటే** ఈ ఎయిర్ పోడ్స్ కూడా అప్ గ్రేడ్ అవుతూ వచ్చాయి. మెల్లగా ప్రపంచంలో అత్యంత పేరెన్నిక గన్న ఇయర్ ఫోన్స్ గా ఎయిర్ పోడ్స్ నిలిచాయి. యాపిల్ ఎయిర్ పోడ్స్ అనంతరం ఈ తరహా టెక్నాలజీతో ఎన్నో ఎయిర్ బడ్స్ వచ్చాయి. కానీ యాపిల్ ఎప్పటికీ యాపిలే. తాజాగా ఎయిర్ పోడ్స్ ప్రో పేరిట సరికొత్త ఇయర్ బడ్స్ ను యాపిల్ అందుబాటులోకి తీసుకువచ్చింది.





**అమెజాన్‌లో** కొన్ని ఎయిర్ కండీషనర్లపై మంచి ఆఫర్లు ఉన్నాయి. వచ్చే వేసవి కోసం ఏసీ కొనాలనుకునే వారికి బెస్ట్ ఆప్షన్లుగా కనిపిస్తున్నాయి.



**పాపులర్ మొబైల్** బ్రాండ్ మోటోరోలా నుంచి తక్కువ ధరలో మరో 4జీ స్మార్ట్‌ఫోన్ రానుంది. ఈ విషయాన్ని మోటోరోలా వెల్లడించింది. గతంలో గ్లోబల్ మార్కెట్‌లో లాంచ్ చేసిన ఈ మొబైల్‌ను ఇప్పుడు భారత్‌కు తీసుకొస్తోంది. రెండు కలర్ ఆప్షన్‌లలో అందుబాటులోకి రానుంది. మీడియాటెక్ హీలియో ప్రాసెసర్, 5000mAh బ్యాటరీతో వస్తుంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"సామ్ ప్రయాణం ఎలా మొదలైందో నాకింకా గుర్తుంది. హాలీవుడ్ ప్రముఖ దర్శకులు రస్సో బ్రదర్స్.. సామ్‌ను తమ ప్రాజెక్ట్‌లోకి ఆహ్వానించడం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది"
– చిన్మయి, గాయని





2

ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ప్రాజెక్ట్ కె' సినిమాని కూడా రెండు భాగాలుగా తీసుకొచ్చే అవకాశాలున్నట్లు సమాచారం.



## 'కీడా కోలా'లో వరదరాజుగా...

తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కీడా కోలా'. విజి సైన్మా పతాకంపై భరత్ కుమార్, శ్రీపాద నందిరాజ్, ఉపేంద్ర వర్మ, శ్రీనివాస్ కౌశిక్, సాయికృష్ణ గద్వాల్, విజయ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఎనిమిది ప్రధాన పాత్రల చుట్టూ సాగే ఈ చిత్రంలో ప్రముఖ నటుడు బ్రహ్మానందం ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ వాళ్ల తాతని గుర్తు చేసేలా... వరదరాజు పాత్రలో కనిపిస్తారని. ఇదివరకు చూడని ఓ సరికొత్త అవతారంలో ఆయన సందడి చేస్తారని సినీవర్గాలు తెలిపాయి. బ్రహ్మానందం పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఈ సినిమాలోని ఆయన లుక్‌ని విడుదల చేశారు.



## ప్రముఖ దర్శకుడు సాగర్ కన్నుమూత

చిత్ర పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. సీనియర్ దర్శకుడు సాగర్ (70) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతోన్న ఆయన చెన్నైలోని నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. పలువురు సినీప్రముఖులు ఆయనకు సంతాపం ప్రకటిస్తున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన సాగర్ అనుకోని విధంగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. రాకాసి లోయ'తో మొదటిసారి దర్శకుడిగా అడుగులు వేశారు. ఆ తర్వాత 'స్టూవర్టుపురం దొంగలు', 'ఓసి నా మరదలా', 'రామసక్కనోడు', 'అమ్మదొంగ' చిత్రాలకు ఆయన దర్శకుడిగా పనిచేశారు. తెలుగు సినిమా దర్శకుల సంఘానికి మూడుసార్లు అధ్యక్షుడిగా పనిచేశారు.



భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరి 9 నుంచి జరగనుంది.



## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాల్లోనే సూర్య, సిరాజ్

టీమ్ఇండియా విధ్వంసక బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఐసీసీ టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌గానే కొనసాగుతున్నాడు. 908 పాయింట్లతో సూర్య అగ్రస్థానంలో ఉన్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఒక్క భారత బౌలర్ కూడా లేడు. ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ పాండ్య మూడో ర్యాంకులో ఉన్నాడు. వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో సిరాజ్ నంబర్‌వన్‌గా కొనసాగుతున్నాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో గిల్ 6, కోహ్లి 7, రోహిత్ 9వ స్థానాల్లో ఉన్నారు.

### రేపటి మ్యాచ్‌లు

జింబాంబ్వే x వెస్టిండీస్
(మ.1.30 నుంచి)

# సవాళ్లను స్వీకరించడం బాగుంటుంది : హార్దిక్ పాండ్య

తొలిసారి స్వదేశంలో న్యూజిలాండ్‌పై మూడు టీ20ల సిరీస్‌ను భారత్ సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది. శుభ్‌మన్ గిల్ (126నా), హార్దిక్ పాండ్య (4/16) రాణించడంతో కీలకమైన మూడో టీ20 మ్యాచ్‌లో భారత్ 168 పరుగుల తేడాతో గెలిచింది. మ్యాచ్ అనంతరం పాండ్య మాట్లాడుతూ "ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకోవడం గురించి ఆలోచించలేదు. అయితే పెద్ద స్టేడియంలో అనుకొన్న విధంగా రాణించడం ఆనందంగా ఉంది. ఈ అవార్డుతోపాటు ట్రోఫీని సొంతం చేసుకోవడంలో సహాయక సిబ్బంది పాత్ర కూడా ఉంది. మైదానం వెలుపల వారి సహకారం ఎనలేనిది. ఇలాంటి మ్యాచ్ ఆడటం నాకెంతో ఇష్టం. నేను ముందస్తు ఆలోచనలు చేయను. విజయానికి ఏమి అవసరమో వాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తా. నా ఉద్దేశం ఒక్కటే.. కెప్టెన్‌గా నా ఆటగాళ్లకు మద్దతుగా నిలుస్తా. దూకుడుగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటా. ఒకవేళ నేను కాస్త తగ్గితే.. నా టర్న్స్ కూడా మారిపోతాయి. సవాళ్లను స్వీకరించడం గురించి ఎప్పుడూ మాట్లాడుకుంటాం. ఇక్కడే మేం ఐపీఎల్ ఫైనల్ ఆడాం. అప్పుడు రెండో ఇన్నింగ్స్ కఠిన సవాల్ ఎదురైంది. కానీ, ఈ మ్యాచ్‌ను మాత్రం ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా చాలా సింపుల్‌గా ఆడాలని భావించాం. ఎందుకంటే ఇది సిరీస్ విజేతను నిర్ణయిస్తుంది. అందుకే తొలుత బ్యాటింగ్ చేశాం. మా వాళ్లు అద్భుతంగా ఆడారు. భవిష్యత్తులో ఇదే ప్రదర్శనను కొనసాగిస్తాం" అన్నారు.



తెలంగాణ

చైతన్యరథం



కెసిఆర్ సర్కార్ ప్రవేశపెట్టే ఈ తొమ్మిదో బడ్జెట్ లో నైనా కనీసం మహిళా విద్య పై శ్రద్ధ పెట్టాలి. మహిళ యూనివర్సిటీ బిల్లును ప్రవేశపెట్టాలి. విద్య పై కేటాయింపులు పెంచాలి.

– తిరునగరి జ్యోత్స్న, టీడీపి జాతీయ అధికార ప్రతినిధి

LISTEN WATCH



## కాసానికి కంభంపాటి పరామర్శ

మాతృమూర్తిని కోల్పోయిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ను బుధవారం ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సమన్వయకర్త కంభంపాటి రాంమోహన్ రావు పరామర్శించారు. బాచుపల్లిలోని ఆయన స్వగృహంలో దివంగత కాసాని కౌసల్య చిత్రపటం ముందు పుష్పాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, ఇతర జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు రాంమోహన్ రావు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పలమనేరులో లోకేష్‌కు అఖండ స్వాగతం

**అడుగడుగునా జన నీరాజనం**

**సమస్యలపై వినతులు స్వీకరించిన లోకేష్**

**పట్టణమంతా కిక్కిరిసిన జనసందోహం**



యువగళం పాదయాత్ర గురువారం పలమనేరు పట్టణం లోకి ప్రవేశించగానే అఖండ స్వాగతం లభించింది. పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజానీకం టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పై పూలవర్షం కురిపించారు. మహిళలు మంగళహారతులు ఇచ్చారు. ఇటీవలికాలంలో ఎన్నడూ లేనంతగా ప్రజానీకం తరలి వచ్చింది. ఈ సందర్భంగా లోకేష్‌ను వివిధ వర్గాల ప్రజలు, సంఘాలు కలుసుకొని వారి సమస్యలను ఏకరువుపెట్టారు.

## కరోనా కంటే జగరోనా వైరస్ ప్రమాదం



సబ్సిడీలు ఇవ్వడం లేదు. పరిశ్రమల ఏర్పాటు కోసం ఇచ్చిన భూమి బలవంతంగా లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జే టాక్స్ విధానం వలన ఎంఎస్ఎంఈ రాష్ట్రంలో కుప్ప కూలిందని చెప్పారు. ఉద్యోగాలు లేక యువత ఇతర రాష్ట్రాలకి తరలిపోతున్నామని, పన్నులు విపరీతంగా పెంచేశారని, కనీసం మౌలిక వసతులు కూడా కల్పించడం లేదని, టీడిపి అధికారంలోకి వచ్చాకా ఎంఎస్ఎంఈ రంగం పడుతున్న సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని లోకేష్ అన్నారు. సబ్సిడీలు టైంకి అందిస్తామని, జగన్ పెంచేసిన పన్నుల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారు.

**పట్టురైతులు నివేదన:**

ప్రభుత్వానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా తొమ్మిదివోట్ల ట్యాక్సులు కడుతున్నప్పటికీ మమ్మల్ని విస్మరిస్తున్నారని. సుమారు 30వేల కుటుంబాలకు పట్టుపరిశ్రమ జీవనోపాధి కల్పిస్తున్నదని, గతప్రభుత్వంలో పట్టురైతులకు ఇచ్చిన ప్రోత్సాహకాలన్నీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలిపివేసిందని, గత ప్రభుత్వం ఇచ్చిన కిలో 50రూపాయల సబ్సిడీ నిలిపేశారని అన్నారు. 75శాతం రాయితీతో పట్టుపురుగులకు కావాల్సిన క్రిమిసంహారక మందులు ఇవ్వడంలేదని. యంత్ర పరికరాలపై 75శాతం సబ్సిడీ ఆపేశారు.

90శాతం సబ్సిడీపై డ్రిప్ పైపులు, పరికరాలను ఇవ్వడం ఆపేశారని వివరించారు. మల్బరీ మొక్కల పెంపకం, పట్టుపురుగుల షెడ్లకు రాష్ట్రప్రభుత్వం వాటా ఇవ్వడం లేదని. గతంలో పట్టుపరిశ్రమ కరెంటు షెడ్లకు కేటగిరి-1 కింద కనెక్షన్ ఇచ్చేవారు. ఇప్పుడు కేటగిరి-2కి మార్చడంతో అదనపు భారం పడుతోందన్నారు. వైసిపి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, గతంలో పట్టుపరిశ్రమకు ఇచ్చిన ప్రోత్సాహకాలన్నీ అధికారంలోకి వచ్చాక పునరుద్ధరిస్తామని, పట్టుపరిశ్రమదారులకు చేయూత అందిస్తామని లోకేష్ హామి ఇచ్చారు.

## పలమనేరులో లోకేష్‌ను కలిసిన టమోటా రైతులు



గిట్టుబాటు ధర లేక నష్టాలపాలవుతున్నామని ఆవేదన చెందుతున్నమని, కిలో టమోటా రూపాయి ధర కూడా పడటంలేదని, కోత ఖర్చులు కూడా రాకపోవడంతో పంటలు చేలో వదిలేస్తున్నామని , రైతులు పంట నష్టపరిహారం రాలేదని టమోటా రైతులు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని జగన్ మోసం చేశాడని, దేశంలోకెల్లా ఏపీలోనే ఎక్కువ మంది రైతులు అప్పులతో సతమతమౌతున్నారని లోకేష్ అన్నారు. టమోటాకు మద్దతు ధర లేక రోడ్లపై పడేసే పరిస్థితి ఏర్పడిందని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేక సీఎం చేతులెత్తేశారని, అధికారంలోకి రాగానే రైతులందరికీ గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై లోకేష్‌కు వారు వినతిపత్రం అందజేశారు. టిడిపి హయాంలో రైతులకు అనువుగా ఉండేందుకు క్యాటిల్ ఫాం వద్ద టమోటా మార్కెట్ ఏర్పాటుచేయాలని నిర్ణయించగా, ప్రస్తుత ప్రభుత్వం అమలుచేయలేదని, పలమనేరులో టమోటా ఫుడ్ ప్రాసెస్ యూనిట్‌ను ఏర్పాటుకు చేయాలని, ప్రతిరైతుకు నూరుశాతం సబ్సిడీ పై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందించాలన్నారు. గత ప్రభుత్వహయాంలో మాదిరి ప్రతిరైతుకు హార్టికల్చర్ తరపున సబ్సిడీని అమలుచేయాలి.

## యువగళం స్పందన చూసి జగన్ గుండె బద్దలైంది: అమర్‌నాధరెడ్డి





గత మూడురోజులుగా ఈ పలమనేరులో యువనేత లోకేష్ పాదయాత్రకు అనూహ్యమైన స్పంధన లభిస్తోంది. ఇది చూసి జగన్ రెడ్డి గుండె బద్దలైంది. బైరెడ్డిపల్లిలో వైసీపీ వాళ్లు కడుపుమంటతో టీడీపీ ఫ్లెక్సీలు చించారు. దమ్ము, ధైర్యం లేని పిరికిపందలు అర్ధరాత్రి రోడ్లపై ఫ్లెక్సీలు చించే నీచ సంస్కృతికి వైసీపీ వాళ్లు దిగజారారు. జగన్ దిక్కుమాలిన పరిపాలనపై మహిళలు ఉమ్ముతున్నారు. నీకు దమ్ముంటే నేరుగా రావాలి, తేల్చుకుందాం. గతంలో మారెడ్డి అంటూ నీ వెంట పడినవాళ్లంతా నేడు లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్నారు. చెత్తపనులు చేస్తూ జగన్ రెడ్ల పరువు తీస్తున్నావు. ఇప్పటికైనా సిగ్గులేని పనులు మాని హుందాగా వ్యవహరించు. లేదంటే నా దమ్మేంటో చూపిస్తాం. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు. నలభై ఏళ్ల టీడీపీ చరిత్ర ఒకలెక్క, వచ్చే పాలనలో ఒక లెక్క కనిపిస్తుంది.

### లోకేష్ పాదయాత్రకు బిజెపి నేతల సంఘీభావం

లోకేష్ యువగళం పాదయాత్రకు బిజెపినేతలు సంఘీభావం తెలిపారు. పలమనేరు నియోజకవర్గం, గాంధీ నగర్ క్రాస్ వద్ద లోకేష్‌ను బిజెపి నేతలు కలిశారు. చిన్న వయసులో పాదయాత్ర చేస్తున్న లోకేష్ భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలకు వెళ్ళాలి అని బీజేపీ నేతలు ఆకాంక్షించారు. లోకేష్‌తో కలసి బీజేపీ స్టేట్ ఎక్స్ క్యూటివ్ మెంబెర్ గుత్త నారాయణ స్వామి నాయుడు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, దీన దయల్, పలువురు నేతలు అడుగులు వేశారు.